
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



సంపుటి : 24 | సంచిక : 40 | ది. 9-4-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## భయపడొద్దు.. ఇన్‌కంట్యాక్స్ వాళ్లేమీ రారు : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** 'భయపడొద్దు.. ఇన్‌కంట్యాక్స్ వాళ్లేమీ రారు' అంటూ ప్రధాని నరేంద్ర మోదీ పీఎంఎంవై లబ్ధిదారునితో సరదాగా అన్న మాటలు వైరల్‌గా మారాయి.మంగళవారం ?ప్రధాని నరేంద్ర మోదీ.. ప్రధానమంత్రి ముద్రా యోజన (పీఎంఎంవై) లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సంభాషించారు. ఈ కార్యక్రమాన్ని ముద్రా యోజన పథకం ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించారు. చిరు వ్యాపారులకు రుణ సహాయం అందించే లక్ష్యంతో 2015లో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పీఎం మోదీ దేశవ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులతో మాట్లాడారు. జమ్ముకశ్మీర్‌కు చెందిన ఒక లబ్ధిదారు తన వ్యాపార విజయ గాథను ప్రధాని మోదీతో పంచుకున్నాడు. తాను ముద్రా యోజన లో రూ. 10 లక్షల రుణం తీసుకుని, వ్యాపారాన్ని విస్తరించినట్లు తెలిపాడు. ఇదే సమయంలో అతను తన ఆదాయం గురించి చెప్పడానికి కొంత ఆలస్యం చేయడంతో.. ప్రధాని మోదీ సరదాగా 'భయపడకు, ఆదాయపు పన్నుశాఖ అధికారులు రారు' అని అన్నారు. ఈ వ్యాఖ్య లబ్ధిదారులలో నవ్వులు పూయించింది. తరువాత ఆ లబ్ధిదారు కూడా నవ్వుతూ తన ఆదాయ వివరాలు తెలియజేశాడు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ ముద్రా యోజన పథకం చిరు వ్యాపారుల కలలను సాకారం చేసిందని, దేశంలోని పేదలు, యువత, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందించిందని పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్ లబ్ధిదారుని విజయాన్ని ప్రధాని ప్రశంసిస్తూ రూ. 10 లక్షల రుణంతో ఎంత పెద్ద వ్యాపారాన్ని నడిపారనేది చూస్తే గర్వంగా ఉందని, ఇది దేశ యువతకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ పథకం కింద ఇచ్చే రుణ పరిమితిని మరింత పెంచే యోచనలో ఉన్నట్లు ప్రధాని మోదీ సూచన ప్రాయంగా తెలిపారు. ముద్రా యోజన పథకాన్ని 2015 ఏప్రిల్ 8న ప్రారంభించారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 46 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు రూ. 27 లక్షల కోట్లకు పైగా రుణాలు మంజూరు చేశారు. ఈ పథకం ద్వారా రుణాలు పొందిన వారిలో 68శాతం మంది మహిళలు ఉన్నారు. ఇది మహిళా సాధికారతకు ఉదాహరణగా పలువురు చెబుతుంటారు.

## పీ4ని విస్తృత పరిచేలా పటిష్ఠ వ్యవస్థ

- ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా 'స్టేట్ లెవెల్ సొసైటీ'
- కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు 'మార్గదర్శి'లను గుర్తించాలి
- పీ4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరోపావర్టీ–పీ4' కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'స్టేట్ లెవెల్ సొసైటీ'ని ఏర్పాటు చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్... వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం :** ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటు న్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

## పవన్ కుమారుడికి అగ్నిప్రమాదం

- స్పందించిన చిరంజీవి, చంద్రబాబు, లోకేష్, కేటీఆర్, జగన్



**అమరావతి/హైదరాబాద్ , ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదంలో గాయపడ్డాడు. సింగపూర్ లో జరిగిన అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డాడు. విషయం తెలియగానే పవన్ కళ్యాణ్ సింగపూర్ కు బయలుదేరారు. ప్రమాద సమయంలో పవన్ విశాఖ పర్యటనలో ఉన్నారు. గాయపడిన మార్క్ శంకర్ కు సింగపూర్ లో చికిత్స అందిస్తున్నారు. కాగా పవన్ కుమారుడు అగ్నిప్రమాదంలో గాయపడటం పై ప్రముఖులతో పాటు రాజకీయ ప్రముఖులు కూడా స్పందిస్తున్నారు. ఈ ఘటన పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. 8 ఏళ్ల మార్క్ శంకర్ ప్రస్తుతం బాగానే ఉన్నాడు.. కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయి అని చిరంజీవి తెలిపారు.అలాగే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. మార్క్‌శంకర్‌కు గాయాలైన విషయం ఆందోళన కలిగించింది. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని చంద్రబాబు ట్వీట్ చేశారు. అలాగే నారా లోకేష్ స్పందిస్తూ.."మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధాకరం. అగ్ని ప్రమాదం గురించి తెలుసుకుని షాక్‌కు గురయ్యా.. మార్క్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ఈ క్లిష్ట సమయంలో పవన్ కుటుంబానికి ధైర్యం చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నా అని లోకేష్ పేర్కొన్నారు.ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందిస్తూ.. "సింగపూర్‌లోని పాఠశాలలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి తెలిసి నేను షాక్ అయ్యాను, అందులో పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డాడు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి ధైర్యం చేకూరాలని, ఆ చిన్నారి త్వరగా.. పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నాను అని ట్వీట్ చేశారు. పవన్ కుమారుడు ప్రమాదంపై బండి సంజయ్ స్పందించారు. "మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధ కలిగించింది.త్వరగా కోలుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా అని బండి సంజయ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## నెమళ్ల అరుపులు.. జింకల పరుగులు...అంతా ఉత్తదే

- ఫేక్ వీడియోలతో తప్పుడు ప్రచారం.. హైకోర్టుకు తెలిపిన సర్కారు
- కౌంటర్ దాఖలుకు రెవెన్యూ, అటవీ శాఖలకు హైకోర్టు ఆదేశం




**హైదరాబాద్,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** కంచ గచ్చిబౌలి 400 ఎకరాల భూమి వ్యవహారంలో కొన్ని దుష్ట శక్తులు పని గట్టుకుని తప్పుడు ప్రచారం సాగించాయని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. నెమళ్లు అరిచినట్లు.. జింకలు భయంతో పరిగెత్తినట్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంలో ఫేక్ వీడియోలు, ఫొటోలను సృష్టించి సామాజిక మాధ్యమాల ద్వారా వైరల్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించింది. ఇలా తప్పుడు ప్రచారం చేసిన వ్యవహారంపై నివేదిక సమర్పిస్తామని హైకోర్టుకు చెప్పింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల్లో చెట్ల నరికివేతను అడ్డుకోవాలని, టీజీఐఐసీకి భూబదలాయించే జీవో 54ను కొట్టేయాలని, అక్కడ నేషనల్ పార్క్ అభివృద్ధి చేయాలని కోరుతూ వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు, శాస్త్రవేత్తలు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌లపై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ యార రేణుక ధర్మాసనం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. వట ఫౌండేషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు ప్రారంభించారు. చెట్ల నరికివేత వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిందని.. ఏప్రిల్ 16న సుప్రీంకోర్టు మరోసారి విచారణ చేపట్టబోతోందని తెలిపారు. వివాదాస్పద ప్రాంతాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని సెంట్రల్ ఎంపవర్ కమిటీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. పర్యావరణ అనుమతులు, పర్యావరణ ప్రభావం ఎలా ఉంటుంది అని అధ్యయనం చేయడం వంటి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సైతం సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. వివాదాన్ని సుప్రీంకోర్టు పరిశీలిస్తున్న నేపథ్యంలో హైకోర్టు ఎదుట ఉన్న పిటిషన్‌లను వాయిదా వేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఇంకా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాల్సి ఉందని, సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని చేపట్టినందున హైకోర్టు ఎదుట ఉన్న పిటిషన్‌లను వాయిదా వేయాలని కోరారు. రాష్ట్ర అటవీ శాఖ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపిస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కొంత మంది తప్పుడు ప్రచారానికి తెర తీశారని, ఫేక్ వీడియోలు, ఫొటోలతో నెమళ్లు అరుస్తున్నట్లు.. జింకలు పరిగెత్తుతున్నట్లు తప్పుడు కథనాలు అల్లారని, దీనిపై ప్రభుత్వం తరఫున నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అన్నివర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. కౌంటర్‌లు, నివేదికలు దాఖలు చేయడానికి అన్ని శాఖలకు అనుమతిస్తున్నామని, రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖలు ఈ నెల 24 వరకు దాఖలు చేయాలని పేర్కొంది. విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. ప్రస్తుతం ఉన్న పిటిషన్లలోని డిమాండ్లతోనే కేఏ పాల్ తాజాగా మరో పిల్ దాఖలు చేశారు. సదరు భూమి అటవీప్రాంతానికి చెందినదని.. దాన్ని రూ.75 కోట్లకు ఎకరం చొప్పున వేలం వేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. పాల్ పిటిషన్‌ను మిగతా పిటిషన్లతో విచారించేందుకు హైకోర్టు అంగీకరించింది.

# జిల్లా జడ్జీల నియామకాలు, బదిలీలు

**అమరావతి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలలోని జిల్లా న్యాయమూర్తులను బదిలీ చేస్తూ, మరికొందరిని జిల్లా న్యాయమూర్తులుగా నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (విజిలెన్స్) ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీగా పనిచేస్తున్న శ్రీమతి ఎం. బబితను విజయనగరం ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు జడ్జీగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ బి. సాయి కల్యాణ్‌ను గుంటూరు జిల్లా ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు జడ్జీగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ వై.వి.ఓ.ఎస్.బి.జి. పార్థసారథిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా నియమించారు. అనంతపురం ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్న శ్రీ జి. శ్రీనివాస్‌ను నెల్లూరు జిల్లా ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు జడ్జీగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న డా. సి. యామినిని కడప ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు జడ్జీగా బదిలీ చేశారు. అనంతపురంలో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీమతి టి. రాజ్యలక్ష్మిని ప్రకాశం జిల్లా 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ డి. అమ్మన్న రాజాను కర్నూలు జిల్లా నంద్యాల 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు జడ్జీగా బదిలీ చేశారు. చిత్తూరు ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎరుగుల భీమా రావును అనంతపురం ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు జడ్జీగా నియమించారు. చిత్తూరులో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీమతి ఎన్. శాంతిని కడపలో ఫ్యామిలీ కోర్టు జడ్జి మరియు 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ షేక్ ఇంతియాజ్ అహ్మద్‌ను కృష్ణా జిల్లా విజయవాడలోని 14వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మరియు ఫ్యామిలీ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ దబ్బిరు విజయ గౌతమ్‌ను విశాఖపట్నం 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ పి. గోవర్ధన్‌ను తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న మిస్ ఎ. వాసంతిని పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలోని 10వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి పి. విజయ దుర్గను విశాఖపట్నంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సిబిఐ కేసుల 1వ అదనపు ప్రత్యేక కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడలోని 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి పి. కమలా దేవిని కర్నూలు 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ జి. భూపాల్ రెడ్డిని కృష్ణా జిల్లా విజయవాడలోని ఎస్‌పిఇ & ఎసిబి కేసుల ప్రత్యేక న్యాయస్థానం జడ్జి మరియు 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలోని 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ వి. నరేష్‌ను విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలోని 10వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి ఎన్. శ్రీవిద్యను కర్నూలులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎస్‌పియు & ఎసిబి కేసుల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి మరియు అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా బదిలీ చేశారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి నిఖిత ఆర్. వోరాను నెల్లూరులోని ఫ్యామిలీ కోర్టు జడ్జి మరియు 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ కె. వెంకట నాగ పవన్‌ను నెల్లూరు జిల్లా గూడూరులోని 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. గుంటూరులో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీమతి ఎ. అనితను కృష్ణా జిల్లా విజయవాడలో ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారికి సంబంధించిన క్రిమినల్ కేసుల విచారణ ప్రత్యేక న్యాయమూర్తిగా నియమించారు. ఆ స్థానంలో విధులు నిర్వహిస్తున్న శ్రీమతి ఎస్. శ్రీదేవిని పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. మచిలీపట్నంలోగల కృష్ణా జిల్లా ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి అరుణ సారికను చిత్తూరు ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. మచిలీపట్నంలోగల కృష్ణా జిల్లా 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ చిన్నంశెట్టి రాజును విశాఖపట్నం ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. ఆ స్థానంలో విధులు నిర్వహిస్తున్న శ్రీ ఆలపాటి గిరిధర్‌ను విశాఖపట్నంలోనే ఆంధ్రప్రదేశ్ వాల్యూ యాడెడ్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా నియమించారు. ఆ స్థానంలో విధులు నిర్వహిస్తున్న శ్రీ జి. గోపిని కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో గల కృష్ణా జిల్లా ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ఎస్సీ మరియు ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తిగా మరియు 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎస్. చిన్న బాబును అనంతపురంలో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా నియమించారు. కృష్ణా జిల్లా విజయవాడలో 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జీగా పనిచేస్తున్న శ్రీ పి. భాస్కర్ రావును పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ ఎం. సునీల్ కుమార్‌ను కృష్ణా జిల్లా విజయవాడలో 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జీగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లా విజయవాడలో 14వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి మరియు అదనపు ఫ్యామిలీ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి యు. ఇందిరా ప్రియదర్శినిని పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని ల్యాండ్ రిఫార్మ్ అప్పిలేట్ ట్రిబ్యునల్ మరియు 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. ఆ స్థానంలో పనిచేస్తున్న శ్రీమతి పి. మంగా కుమారిని విశాఖపట్నంలో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లా విజయవాడలో 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎస్. నాగేశ్వరరావును విశాఖపట్నంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఛైర్మన్ మరియు లేబర్ కోర్టు ప్రిసైడింగ్ అధికారిగా నియమించారు. కృష్ణా జిల్లా విజయవాడలో 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ పి. రాజా రామ్‌ను విశాఖపట్నంలోని అదనపు ఫ్యామిలీ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. కృష్ణా జిల్లా విజయవాడలోని ఎస్‌పిఇ & ఎసిబి కేసుల ప్రత్యేక న్యాయమూర్తి మరియు 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి బి. సత్య వెంకట హిమబిందును అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీగా బదిలీ చేశారు. కర్నూలులోని ఎస్సీ/ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి మరియు 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ పి. పాండురంగా రెడ్డిని కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి ఎ. పూర్ణిమను ప్రకాశం జిల్లా ఒంగోలులోని 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి (ఫాస్ట్ ట్రాక్ కోర్టు)గా బదిలీ చేశారు. కడపలో ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి గోళ్ళ శ్రీదేవిని అనంతపురంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఛైర్మన్ మరియు లేబర్ కోర్టు ప్రిసైడింగ్ అధికారిగా నియమించారు. నెల్లూరులో ఫ్యామిలీ కోర్టు జడ్జి మరియు 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి షమీ పర్వీన్ సుల్తానా బేగంను గుంటూరులో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా నియమించారు. విశాఖపట్నంలో ఫ్యామిలీ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న కుమారి కె. వాణిశ్రీని పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీమతి శెనగరపు ఉమా సునందను తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఎస్సీ మరియు ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి మరియు 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా బదిలీ చేశారు. విశాఖపట్నంలో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీమతి జి. ఆనందిని తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఎస్సీ మరియు ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి మరియు 10వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీమతి ఆర్. శ్రీలతను చిత్తూరు జిల్లా మదనపల్లిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. ఏలూరులో 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా మరియు మహిళలకు సంబంధించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీమతి జి. రాజేశ్వరిని కృష్ణా జిల్లా విజయవాడలోని మహిళా కోర్టు న్యాయమూర్తి మరియు 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో 3వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) పనిచేస్తున్న శ్రీ డి. రాములును గుంటూరులోని ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఛైర్మన్ మరియు లేబర్ కోర్టు ప్రిసైడింగ్ అధికారిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీ డి. తిరుమలరావును శ్రీకాకుళం జిల్లా లక్ష్మీపేటలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. కృష్ణా జిల్లా విజయవాడలోని కో–ఆపరేటివ్ ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా పనిచేస్తున్న శ్రీ టి. వెంకటేశ్వర్లును విజయవాడలోనే ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి మరియు 4వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న శ్రీమతి కె. సునీతను విజయవాడలోనే కో–ఆపరేటివ్ ట్రిబ్యునల్ ఛైర్మన్‌గా బదిలీ చేశారు. అనంతపురం జిల్లా గుత్తిలో 6వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎం. శ్రీహరిని తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలోని 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. అనంతపురంలో 4వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి మరియు మహిళలకు సంబంధించిన కేసుల ప్రత్యేక న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీమతి ఎం. శోభారాణిని కర్నూలులో ప్రస్తుతం ఖాళీగా ఉన్న సిబిఐ కేసుల ప్రత్యేక న్యాయమూర్తిగా నియమించారు. చిత్తూరు జిల్లా మదనపల్లిలో 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న బండెల అబ్రహంను కృష్ణా జిల్లా విజయవాడలోని 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. చిత్తూరులో 6వ అదనపు జిల్లా మరియు మహిళల కేసుల న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీ బి. బాబు నాయక్‌ను కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ఎస్సీ మరియు ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి మరియు 10వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. రాజమహేంద్రవరంలో ఎస్‌పిఇ మరియు ఎసిబి కోర్టు ప్రత్యేక న్యాయమూర్తిగా పనిచేస్తున్న శ్రీ పి.వి.ఎస్. సూర్యనారాయణ మూర్తిని చిత్తూరు జిల్లా మదనపల్లిలోని 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురంలో అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఎం. శంకర్ రావును చిత్తూరులో సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు ద్వారా చిల్డ్రన్స్‌కు రక్షణ కల్పించే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా నియమించారు. కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డలో 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జిగా పనిచేస్తున్న శ్రీ ఆర్.వి.వి.ఎస్. మురళీ కృష్ణను పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులోని 5వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి మరియు మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల విచారణ ప్రత్యేక కోర్టు జడ్జిగా నియమిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ కాబడిన న్యాయమూర్తులు ఈనెల 21వ తేదీలోగా తమ పోస్టుల నుండి రిలీవ్ అయ్యి కొత్త పోస్టులలో జాయిన్ అవ్వాలని రిజిస్ట్రార్ (విజిలెన్స్) తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## రాప్తాడులో జగన్ హెలికాప్టర్ ధ్వంసం..!!



**రాప్తాడ్,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి జగన్ హెలికాప్టర్ డ్యామేజ్ అయింది. రాప్తాడు పర్యటనలో భాగంగా జగన్ ప్రత్యేక హెలి కాప్టర్ లో అక్కడకు చేరుకున్నారు. తిరిగి అదే హెలికాప్టర్ లో జగన్ బెంగళూరు వెళ్లాల్సి ఉంది. అయితే, భారీగా అభిమానులు తరలి వచ్చా రు. జగన్ పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన కురుబ లింగమయ్య పరా మర్శ పూర్తి చేసుకొని వచ్చే సమయానికి హెలికాప్టర్ డామేజ్ కావటం తో.. పైలెట్లు అందులో ప్రయాణానికి తిరస్కరించారు. సరైన భద్రత లేని కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. **అనూహ్య ఘటన..** మాజీ ముఖ్యమంత్రి రాప్తాడు పర్యటనలో అనూ హ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. జగన్ పత్యేక హెలికాప్టర్ లో రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చేరకు న్నారు. అక్కడ జగన్ చేరుకునే సమయానికి పెద్ద సంఖ్యలో పార్టీ కేడర్.. అభిమానులు తరలి వచ్చారు. జగన్ అక్కడ హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆ తరువాత కూటమి ప్రభుత్వం ఏర్పాటు నుంచి చోటు చేసుకుంటున్న వరుస సంఘటలన పైన మండిపడ్డారు. వైసీపీ నేతలను ఉద్దేశ పూర్వకంగా అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. అదే సమయంలో చంద్రబాబుకు గులాంగిరీ చేస్తున్న పోలీసులను తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగం లో నుంచి తెలిగిస్తామని జగన్ హెచ్చరించారు.

## కూనసాని వంశీకృష్ణ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు..



**కృత్తివెన్ను,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిషత్ అధ్యక్షుడు కూనసాని గరుడ ప్రసాద్ తనయుడు దివంగత వంశీకృష్ణ జ్ఞాపకార్థం సీతనపల్లి మెయిన్ సెంటర్ నందు వేసవిలో ప్రజల దాహార్తి ని తీర్చడానికి చలివేంద్రమును మంగళవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సాయి సందీప్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఎన్. వెంకటేశ్వరరావు, డాక్టర్ మిధున, సహకార బ్యాంకు మాజీ అధ్యక్షుడు లక్ష్మోజి, కూనసాని సుగుణ కుమార్, గోపిశెట్టి వీరాస్వామి, కూనసాని మురళి, స్థానిక సర్పంచ్ సునీత ,పలు వురు గ్రామస్తులు గ్రామ ప్రజలు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన గూడ్స్ వ్యాను

● అక్కడికక్కడే మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడు





**మైలవరం,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ద్విచక్ర వాహనాన్ని గూడ్స్ వ్యాను ఢీ కొట్టడంతో ఒక వ్యక్తి తీవ్ర గాయలతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పుల్లూరు గ్రామం వద్ద హరీష్ హోటల్ సమీపంలో 30వ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లూరు గ్రామ శివారు బాడవ గ్రామానికి చెందిన ఆకుతోట శ్రీనివాసరావు పుల్లూరు నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా అదే సమయంలో తిరువూరు వైపు నుంచి వస్తున్న గూడ్స్ వ్యాను ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాని కి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సత్యసాయి చలివేంద్రాన్ని ప్రారంభించిన సబ్ రిజిస్ట్రార్ డి.జైరాజ్



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** రోజురోజుకు పెరుగుతున్న ఎండవేడిమి ప్రజల దాహార్తిని తీర్చేందుకు సత్య సాయి సేవాసమితి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందించదగ్గ విషయమని కానుమోలు సబ్ రిజిస్ట్రార్ డి. జైరాజ్ అన్నారు. మంగళవారం బాపులపాడు మండలం కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద హనుమాన్ జంక్షన్ సత్య సాయి సేవాసమితి ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని సబ్ రిజిస్ట్రార్ జైరాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అందరికీ మంచినీరు అందించారు. ఈ కార్యక్రమంలో కానుమోలు జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మజ, సత్య సాయి సేవా సమితి కన్వీనర్ బెక్కం వేంకటేశ్వరరావు, కె. సుకుమార్, ఎన్.కృష్ణ, జి. భార్గవ్,ఎన్.వేణు,మహిళా కో ఆర్డినేటర్ గొర్రెల భవానీ, కె.మాధవీ,బి.శ్రీలక్ష్మి, సిహెచ్ లక్ష్మీ, బి.సాయి యశస్విని, వడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బందరు బార్ అసోసియేషన్ అధ్యక్ష రేసులో లో మరోసారి బూరగడ్డ అశోక్



**పెడన,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** బందరు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్ మరోసారి పోటీలో నిలిచారు ఈనెల 16 వ తేదీన బార్ అసోసియేషన్ కు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. పెడన నియోజకవర్గం గూడూరు మండలం కంకటావ గ్రామానికి చెందిన అశోక్ గత ఎన్నికల్లో82 ఓట్ల మెజారిటీ తో భారీ విజయాన్ని చవి చూసారు ఆయన పెదనాన్న మాజీ శాసనసభ్యులు బూరగడ్డ నిరంజన్ రావు కూడా అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేసిన సంగతి తెలిసిందే. గత సంవత్సరం నుంచి బార్ అసోసియేషన్ కు అశోక్ అందించిన సేవలు బార్ అసోసియేషన్ చరిత్రలో తిరగరాయనివి అని చెప్పవచ్చు. బాధ్యతలు స్వీకరిస్తూనే డి ఎల్ ఎస్ ఏ సంప్రదాయాలను దారికి తెచ్చిన ఘనుడు అశోక్. అంతకుముందు వారి ఆహ్వాన పత్రికలో బార్ అసోసియేషన్ పేరు ఉండేది కాదు. వారు ప్రెసిడెంటుకి ఫోన్ చేసేవారు. జిల్లా జడ్జీ ఏమనుకుంటారేమోనని హాజరయ్యేవారు. ఆ సంప్రదాయానికి అడ్డుకట్ట వేసి బార్ అసోసియేషన్ ప్రతిష్ట ను అశోక్ ఇనుమడింపజేశారు. ఆహ్వాన పత్రికలో తప్పని సరిగా బార్ అసోసియేషన్ పేరుండేలా చేశారు ఆరవ అదనపు కోర్టు విషయంలో రిట్ పిటిషన్ వేసే అవకాశం ఉన్నా స్వప్రయోజనాలకోసం రిట్ పిటిషన్ దాఖలు చేయనన్న వారు అశోక్ కు పోటీదారు. అయన వచ్చాక చావబోతున్న ప్రాణికి తులసి తీర్థం పోసి బ్రతికించినట్లు వెళ్ళిపోతున్న ఆరవ అదనపు జిల్లా కోర్టు విషయంలో బార్ అసోసియేషన్ చరిత్రలో తొలిసారిగా రిట్ పిటిషను దాఖలు చేసి తొమ్మిది నెలలు జీవం పోసినారు మరలాఅశోక్ రావాలి సుప్రీంకోర్టులో అప్పీలు చేయాలి అని పలువురు న్యాయవాదులు భావిస్తున్నారు ఆరవ అదనపు జిల్లా కోర్టు బందరులోనే ఉండాలి కొత్తకోర్టులు జిల్లాకేంద్రం బందరు లోనే ఉండాలనే భావనతో ఎన్ డి పి ఎస్ కోర్టు స్థాపనకు మరొక రిట్ దాఖలు చేసిన పనిమంతుడు అశోక్ సీనియర్ న్యాయవాదుల కన్నా జూనియర్ న్యాయవాదులకు చాలా ఉపయోగం భావితరం న్యాయవాదులు సంతోషమే ఆయనకు దీవెనలు అందుకు అశోక్ సమర్థులు ఆయన పోటీదారులలో ఒకరు రిట్ వేసే అవకాశం ఉన్నా వేయటానికి వెనుకాడిన వారన్న అపవాదు వుంది. అలాంటి వారు ఈ పిటిషన్లు కొనసాగిస్థారన్న నమ్మకం ఎవరికీ లేదు. ఏవిషయంలో అయినా సరే పోరాటపటిమ కలిగిన అశోకుని మరోసారి అధ్యక్షునిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత న్యాయవాదులు మీద ఉంది అనడంలో సందేహం లేదు.

## గ్రామీణ స్థాయిలో డ్రా ప్రక్రియ వినూత్న ఆలోచన




**విస్సన్నపేట,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో బీసీ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో పలు సామాజిక వర్గాలకు అందించే సబ్సిడీ రుణాల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం ముగిసింది. మేదర సామాజిక వర్గానికి నరసాపురం కెనరా బ్యాంక్ సబ్సిడీతో మూడు లక్షల యూనిట్ 1 విసన్నపేట ఎస్బిఐ 3 యూనిట్ ఒకటి ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా ఆర్యవైశ్య 1 బ్రాహ్మిణ్ ఒకటి ఈబీసీ 1 కమ్మ 4 రెడ్డి ఒకటి 50% సబ్సిడీపై 1,50,000 ఒక్కొక్కరికి అందించేందుకు కెనరా బ్యాంక్ విస్సన్నపేట నరసాపురం ఎస్బిఐ విస్సన్నపేట పుట్రెల ఇండియన్ బ్యాంక్ విస్సన్నపేట ముందుకు వచ్చాయి జనరిక్ ఫార్మసీ షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ విస్సన్నపేట కమ్మ కార్పొరేషన్ నాలుగు లక్షల రుణం నాలుగు లక్షల సబ్సిడీ రెండు యూనిట్లకు 16 లక్షలు ఇచ్చేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కుమ్మరి సామాజిక వర్గ ప్రజానీకానికి ఎస్ బి ఐ పుట్రెల సబ్సిడీతో మూడు లక్షలు ఒకటి ఇండియన్ బ్యాంకు విస్సన్నపేట మరి ఒక యూనిట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పరిధిలో విస్సన్నపేట ఇండియన్ బ్యాంక్ 3 5 లక్షల సబ్సిడీ ఐదు లక్షల రుణం విస్సన్నపేట యూనియన్ బ్యాంకు మూడు కెనరా బ్యాంక్ విస్సన్నపేట రెండు కెనరా బ్యాంకు తెల్ల దేవరపల్లి ఒకటి, కెనరా బ్యాంక్ నరసాపురం ఒకటి వీటితో పాటు సెల్ఫోన్ రిమాండ్ స్కీమ్ కింద కెనరా బ్యాంక్ నరసాపురం ఏడు యూనిట్లు కాగా 6.25 సబ్సిడీ 6.25 బ్యాంకు రుణం, తెల్లదేవరపల్లి కెనరా బ్యాంక్ ఎనిమిది యూనిట్లు 8.85 సబ్సిడీ 85 బ్యాంకు రుణం, కెనరా బ్యాంక్ విస్సన్నపేట 8 యూనిట్లు 6.5 0 సబ్సిడీ 6.5 0 బ్యాంకు లోను, ఇండియన్ బ్యాంక్ విస్సన్నపేట 11 యూనిట్లు కాక 11.00 సబ్సిడీ 11.00 బ్యాంకు రుణం ఎస్బిఐ పుట్రెల 6.25 సబ్సిడీ 6.25 బ్యాంకు రుణం ,విస్సన్నపేట ఎస్బిఐ 10 యూనిట్ 9.75 సబ్సిడీ 9.75 బ్యాంకు లోను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విస్సన్నపేట 9 యూనిట్లు 8.50 సబ్సిడీ 8.50 బ్యాంకు రుణం ఇచ్చేందుకు ముందుకు రావడం జరిగింది. అయితే గత వైసిపి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఊసు లేకపోవడంతో ప్రస్తుత టిడిపి మిత్రపక్ష కూటమి రుణాలు కొరకు 1200 దరఖాస్తులు ఆన్లైన్ జరిగింది. మండలంలో ఒక గ్రామ పెద్ద మాట్లాడుతూ మా గ్రామానికి ఇచ్చిన కోటా ప్రకారం మండల అధికారులు బ్యాంకర్లు అర్హులైన వారి జాబితా నంబర్ల వారీగా చిన్నపిల్లలతో డ్రా తీసి లోన్ అందించేందుకు ప్రయత్నిస్తామని 63 యూనిట్లే కావడంతో దరఖాస్తుదారులందరూ మాకు కావలసిన వారే కావడంతో ఎవరిని ఒప్పించకుండా అర్హులందరి నంబర్లను డ్రామా కలిపి సబ్సిడీతో కలిపిన రుణాన్ని అందించేందుకు అడుగులు వేస్తున్నట్లు మీడియాకు చెప్పడం జరిగింది.

## ఏపీ-ఒడిశా సరిహద్దులో అక్రమ మద్యం తయారీ యూనిట్లపై సంయుక్త దాడులు

● రాహుల్ దేవ్ శర్మ మార్గనిర్దేశకత్వంలో భారీ ఆపరేషన్ - వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం





**అమరావతి, ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దులో అక్రమ మద్యం తయారీపై కఠిన చర్యలు తీసుకుంటూ, రెండు రాష్ట్రాల అధికారులు సంయుక్త ంగా ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్ను అమలు చేయడానికి ఎన్ఫోర్స్మె ంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మరియు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో వ్యూహాత్మక చర్యలు తీసుకున్నారు. సులవా పెడిమ, కేరాడ, వలవా, వనజా అడవి ప్రాంతాల్లో అక్రమ మద్యం తయారీ యూనిట్లను గుర్తించి, వాటిని ధ్వంసం చేశారు.

**అక్రమ మద్యం పట్టివేత -భారీ స్థాయిలో బెల్లం ఊట ధ్వంసం..** ఈ దాడులలో 11,200 లీటర్ల బెల్లం ఊట (అక్రమ మద్యం తయారీలో ప్రధాన ముడిపదార్థం) ను ధ్వంసం చేసి, దాన్ని వినియోగించకుండా అడ్డుకున్నారు. అదనంగా, 200 లీటర్ల అక్రమంగా తయారైన మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలపై 6 కేసులు నమోదు చేసి, అక్రమ మద్యం ముఠాలపై మరింత కఠినంగా వ్యవహరించేందుకు చర్యలు తీసుకున్నారు.

**అక్రమ మద్యం తయారీ దారులపై గట్టి నిఘా::** అధికారులు ప్లాస్టిక్ డ్రములు, బకెట్లు, ఫర్నేసులు, కంటైనర్లు, జాగరీ నిల్వలు, మంటకు వాడే చెట్ల కొమ్మలు లాంటి అనేక పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ యూనిట్లు అడవుల్లో పనిచేస్తుండటంతో, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని వాటిని ధ్వంసం చేశారు. అనేకమంది అనుమానితులను అదుపులోకి తీసుకుని, వీరి వెనుక ఉన్న పెద్ద ముఠాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**ఏపీ, ఒడిశా ఎక్సైజ్ శాఖల సమిష్టి కృషి:** ఈ ఆపరేషన్ను ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖకు చెందిన 54 మంది అధికారులు, ఇంటెలిజెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ వింగ్ సభ్యులు, అలాగే ఒడిశా ఎక్సైజ్ శాఖకు చెందిన 15 మంది అధికారులు సమన్వయంతో అమలు చేశారు. వారి కృషి వల్ల ఈ దాడులు విజయవంతమయ్యాయి, తద్వారా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం తయారీలో భారీ దెబ్బకొట్టబడింది.

**అక్రమ మద్యం వ్యాపార నిర్మూలనకు కఠిన చర్యలు..** ఈ ప్రత్యేక ఆపరేషన్ ద్వారా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ మద్యం ఉత్పత్తిని పూర్తిగా అంతమొందించేందుకు తమ నిబద్ధతను ప్రదర్శించాయి. కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, మరింత గట్టి నిఘా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉన్నారు.

## శ్రీ తిరుపతమ్మ దేవస్థానం నిబంధనలో సత్రాలకు వర్తించవా....?

● సత్రంలో కనిపించని ధరలు పట్టికలు... ● నిబంధనలకు విరుద్ధంగా సత్రాల గదులు అద్దెకు....

● చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఆలయ అధికారులు

**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం కు చెందిన సత్రాలు నిర్వాహకులు దేవస్థాన నిబంధనలకు విరుద్ధంగా భక్తులకు గదులు అద్దెకిస్తున్నారు,అమ్మవారి దేవస్థానం వద్ద నిర్వహించుకును పలు రకాల వ్యాపారాలకు దేవస్థానం వారు నిర్ణయించిన రేట్లు మాత్రమే విక్రయాలు జరపాలి అంటూ ధరల పట్టికలను ఏర్పాటు చేశారు. దేవస్థానానికి సంబంధించిన సత్రాల్లో మాత్రం ఎటువంటి ధరల సూచిక బోర్డులను ఏర్పాటు చేయకపోవడంపై పలు అనుమానాలకు అవకాశం ఇస్తున్నారని స్థానిక ప్రజలు,భక్తులు తెలుపుతున్నారు.,ఆలయ ప్రధాన అధికారుల కు సంబంధించిన ఆఫీసులు మొత్తం సత్రాల్లోనే ఉన్న ప్రతి నిత్యం ఆలయ అధికారులు అక్కడే ఉన్న సత్రాల్లో మాత్రం ధరల పట్టికను ఏర్పాటు చేయకపోవడంతో అమ్మవారి సత్రాల్లో బస చేయటానికి వచ్చిన భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. భక్తుల వద్ద నుండి నిర్వాహకులు




ఇష్టానుసారంగా గంటలు లెక్క గదులు అద్దెకిస్తూ భక్తులు వద్ద నుండి అధిక ధరలు వసూలు చేస్తున్నారని స్థానికులు, భక్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు ఆలయ నిబంధనల ప్రకారం ధరల పట్టుకను ఏర్పాటు చేసి భక్తుల దోపిడీకి గురి కాకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

## ఇంజినీర్ల ఆధ్వర్యంలో ఆహ్లాదంగా 2 కె 25



**అమలాపురం,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విభాగం ఆధ్వర్యంలో డ్రీమ్ 2కె 25 జిల్లా స్థాయి క్రీడా ఉత్సవాలు ఆహ్లాదంగా జరిగాయి. అమలాపురంలోని బాబు జగ్జీవన్ రావు కమ్యూనిటీ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ రాజ్ అధికారి పి.కృష్ణా రెడ్డి,రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రాము,నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ ఎన్ వి.కృష్ణ రెడ్డి, డ్రెయిన్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంవివి.కిషోర్, పంచాయత్ రాజ్ ప్రాజెక్టు డీ.ఈ.ఈ. అన్యం రాంబాబు, పంచాయత్ రాజ్ అమలాపురం సబ్ డివిజన్ డీ.ఈ.ఈ. పి.ఎస్ రాజ్ కుమార్, పి.గన్నవరం పంచాయితీ రాజ్ డి.ఇ.ఇ వి.చంద్రశేఖర్,కొత్తపేట పంచాయితీ రాజ్ డీ.ఈ.ఈ.ఏ వి సూర్యనారాయణ, ముమ్మిడివరం పంచాయితీ రాజ్ డి.ఇ.ఇ.పి.వి శ్రీనివాసరావు పంచాయితీ రాజ్ ఏఈ లు, జిల్లాలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమక్షంలో ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడలలో విజేతలకు బహుమతుల ప్రదానం చేసారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్రింద స్థాయిలో పడుతున్నా సమస్యలను తెలిపారు. అలాగే ప్రభుత్వం తలపెట్టిన గ్రామ సచివాలయాల హేతుబద్ధీకరణలో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఇంజనీరింగ్ శాఖలకు కేటాయించే విధంగా ప్రభుత్వానికి నివేదించవలసిందిగా అధికారులను కోరుతున్నారు. కార్యక్రమంలో ఈఈ కార్యక్రమములో ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాలె సురేష్, ప్రధాన కార్యదర్శి షాలేం రాజ్ ,అసోసియేషన్ సభ్యులు సుమారు 300 మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 12వ తేదీన జాబ్ మేళా




**అమలాపురం,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు జాబ్ మేళాను ప్రారంభిస్తారు. సుమారు 12 కంపెనీలకు చెందిన మానవ వనరుల రిసోర్స్ పర్సన్స్ ద్వారా నిరుద్యో గులకు అర్హత ధ్రువపత్రాలు పరిశీలన అనంతరం ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల నిర్వహణకై అభ్యర్థులను ఎంపిక చేస్తారని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరి శేషు తెలిపారు కావున నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కాళ్లపై తాము నిలబడే విధంగా జీవనోపాధి పొందాలని ఆకాంక్షించా రు. మంగళవారం జాబ్ మేళా గోడ పత్రికను, మాండేటరీ రిజిస్ట్రేషన్ క్యూ ఆర్ కోడ్ పత్రికను జిల్లా కలెక్టర్లు ఆర్ మహేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజరు గోళ్ల రమేష్,రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కళాపీఠానికి నాట్యాచారిణి గీతా అపర్ణ వితరణ..



**అవనిగడ్డ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడి కి ప్రవాస భారతీయురాలు నాట్యాచారిణి తురగా గీతా అపర్ణ యాభై వేల విలువైన సామాగ్రిని వితరణగా అందించారు. గత నెలలో శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠాన్ని సందర్శించిన ఆమె అధ్యాపకులు,విద్యార్థులతో చర్చించి అవసరాలను గుర్తించారు. నాట్య విద్యార్థుల అవసరార్థం వారికి ఉపయోగపడే విధంగా వాటర్ ప్యూరిఫైయర్ , నాట్యం చేసేటప్పుడు అవసరమైనటువంటి పరికరాలు అయిన మైక్ సెట్ ఆంప్లిఫైర్ మరియు మిక్సర్ ఇలా 50 వేల రూపాయల విలువగల పరికరాలను సమకూర్చారు . మంగళవారం కళాపీఠం లో పరికరాలన్నీ అందజేయడం జరిగింది. ఈమె అందించిన వితరణకు ,సేవాత్పరతకు ఆంధ్ర ప్రాంతం ప్రాంగణాల స్పెషలాఫీసర్ ఆచార్య వి నిరీక్షణ బాబు, కళాపీఠం ప్రిన్సిపల్ ఎం శ్రీనివాసరావు ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్ వేదాంతం వెంకట దుర్గా భవాని, పసుమర్తి హరినాథ్ శాస్త్రి, లైబ్రేరియన్ వై వి పణి కుమార్ కళా పీఠంవిద్యార్థిని విద్యార్థులు సిబ్బంది ఈ సందర్భంగా గీతా అపర్ణకు ధన్యవాదాలు తెలిపారు.

## ఏఎంసీ వైస్ చైర్మన్ మూడుసార్లు పొందిన ఒకే కుటుంబం



**విస్సన్నపేట,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వైభవ్ జ్యూయాలరీ అధినేత కె.వి నాగేశ్వరరావు మలి విడత తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ పదవి వరించడంతో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఏఎంసి వైస్ చైర్మన్ గా సేవలందించిన ఆయనకే ప్రస్తుత తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సిఫారసుతో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని ఆశీస్సులు తో రెండవసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నాగేశ్వరరావు తండ్రి ల్యాండ్ లార్డ్ దివంగత కుక్కడపు మోహనరావు అంతకుముందే తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ గా సేవలందించడం సర్వత్రా తెలిసిందే. రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి సహకార సంఘ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని నామినేటెడ్ పోస్టుల పంపిణీ జరిగినట్లు పలువురు అనుకుంటున్నారు.

## టెన్నికాయిట్ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటుకు ఆహ్వానం



**తిరుపతి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ అసోసియే షన్ ద్వారా తిరుపతిలో నూతన జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఏర్పాటు చేయటం గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఎన్ వి సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ విభజన తర్వాత తిరుపతి జిల్లా టెలికాయిట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం కోసం రాష్ట్రం తరఫున ఈనెల 13వ తేదీన స్థానిక కలశం బిల్డింగ్ దగ్గర ఉన్న అను ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నందు ఎన్నికల నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆసక్తి గలవారు టెన్నికాయిట్ మండల సంఘాలు, క్లబ్బులకు సంబంధించి ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఎవరైతే తమ పేర్లు నమోదు చేసుకుంటారు వారితో తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని13వ తేదీన ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,

● సన్న బియ్యం పథకాన్ని పేదలందరూ వినియోగించుకోవాలి, ● నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి,



**కీసర, నాగారం, ఏప్రిల్,08:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న సన్నబియ్యం లబ్ధిదారులు రాగుల లక్ష్మి, గడ్డం కళమ్మ, వంగపల్లి మమత, ఆరుట్ల స్వాతిల ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నం, భోజనం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పై వారి అభిప్రాయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు... ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి సన్న బియ్యం పంపిణీ చేపట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సాధ్యమైందని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఇంతకుముందు ధనికులు తినే సన్న బియ్యం తమలాంటి పేదవారు తింటున్నారని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్, మాజీ ఎంపిటిసి పంగ ముత్యాలు, మాజీ కౌన్సిలర్లు పంగ హరిబాబు,మాదిరెడ్డి వెంకటరెడ్డి,సూరి శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డ్ నెంబర్ కిల్లర్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనపురం కొండల్ రెడ్డి, అన్నంరాజు సురేష్, బీసీ సెల్ అధ్యక్షులు రాంగోని శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ సంతోష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ర్యాల్య సన్నీ యాదవ్, కే.రవి మనోహర్ చెల్లా, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక శ్రద్ధ...

***యూనివర్సిటీలో ఖాళీల నియామకం గైడ్ లైన్స్ విడుదల శుభపరిణామం***

***ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు .***



**హైదరాబాద్, ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులలో 50 శాతం ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం ద్వారా విద్యారంగంపై ఆయనకున్న శ్రద్ధను సూచిస్తుందని ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అన్నారు. రాష్ట్రంలో ఏ రంగంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకత అని కొనియాడారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలో తగినంతమంది లెక్చరర్లు లేకపోవడం వల్ల న్యాక్ గ్రేడింగ్ తగ్గిపోయే ప్రమాదం పొంచి ఉందన్న విషయాన్ని ఇటీవల తాము సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారన్నారు. రాష్ట్రంలోనే అన్ని యూనివర్సిటీలోని లెక్చరర్ పోస్టుల్లో 50శాతం ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఈ మేరకు గైడ్లైన్స్ విడుదలయ్యాయి అన్నారు. సుమారు 10 ఏళ్లుగా యూనివర్సిటీలో లెక్చరర్ల నియామకం జరగలేదని, లెక్చరర్ల కొరత వేధిస్తుండముతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎలాగైనా ఈ సమస్యను పరిష్కరించుకోవాలన్న గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేశారన్నారు. ఇదిలా ఉండగా లెక్షరర్ పోస్టుల భర్తీ వల్ల తమ ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందంటూ కొంతమంది కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదే అని సిఎం భరోసా ఇచ్చారన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పలు రకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇదే సమయంలో అధ్యాపకుల బాగోగులు కూడా ఖచ్చితంగా దృష్టిలో పెట్టుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారన్నారు.






వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారినీ మంగళవారం దర్శించుకున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కోశాధికారి దార బోయిన. శ్రీనివాస్ యాదవ్ కుటుంబం ... ఈ సందర్భంగా తమ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ను కలసి అభినందనలు తెలుపుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన కార్యదర్శి అంబటి. సంతోష్ యాదవ్

**వార్తా ప్రభ, వేములవాడ**

# రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు

● వాహనదారులకు ప్రమాదాలు ● ప్రమాదాలకు గురి అయినా ఓ కుటుంబం ● రోడ్లపై రాళ్ల కుప్పలు గుంతలు తవ్వడం ● ప్రమాదాలకు నిలియంగా సుజాతనగర్ సెంటర్ ● పట్టించుకోని సంబంధిత అధికారులు ..





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలం కేంద్రం లోని రోడ్లు ఆక్రమించి జోరుగా వ్యాపారాలు వాహనదారులకు ప్రమాదాలు ప్రమాదాలకు గురి అయినా ఓ కుటుంబంరోడ్లపై రాళ్ల కుప్పలు గుంతలు తవ్వడం ప్రమాదాలకు నిలియంగా సుజాతనగర్ సెంటర్ మారిందంటున్న ప్రజలు కిలోమీటర్ పొడవున ఉన్న ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారిపై రెండు వైపుల ఉన్న షాపుల యాజమానులు రోడ్లు ఆక్రమించి ఎతెచ్చుగా వ్యాపారం రోడ్డుకి ఇరువైపులు బఫర్ జోన్ లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు కొంతమంది వ్యాపారస్తులు, షాపింగ్ కాంప్లెక్స్ ల ముందు ఏకంగా రోడ్డుమీదనే పలు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కొందరు షాపుల యాజమానులు వ్యాపారస్థులకు షాపుల ముందు,బడ్డీ కోట్లు,పండ్లు, కూరగాయల, టీ దుకాణాలు పెట్టించి వారి వద్ద నుంచి నెలకు మూడు నుంచి ఐదు వేల రూపాయలు అద్దెలు తీసుకుంటున్నారని తెలుస్తోంది. చీరువ్యాపారుల సందడితో మేయిన్ రోడ్డుపై వెళ్లే బాటసారులు,వెహికల్ తో వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా గతంలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్ షల్టర్ ఉండేది అది కాస్త కొంత రోడ్డు వెడల్పు లో పొగ మిగతాది షాపింగ్ కాంప్లెక్స్ వారు దర్జాగా స్వాహా చేశారు కనీసం ప్రయాణికులు వర్షం వచ్చినా ఎండలు వచ్చినా నిలుచోటానికి గజం జాగా కూడా లేని పరిస్థితి సెంటర్లో ఏర్పడ్డది మండల కేంద్రం ఏర్పడి నేటికీ పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మండల కేంద్రంలో బస్ షెల్టర్ లేక పోవడం గమనాహరం దీనికి సంబంధించిన అధికారులు స్పందించి సుజాతనగర్ మండల కేంద్రంలో బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు ప్రయాణికులు రోడ్డుమీద నిలుచోటం చాలా ఇబ్బందికరంగా మారింది ఇష్టానుసారంగా సుజాతనగర్ ప్రధాన కూడలిలో మద్యం,అమ్మకాలతో విసుగెత్తిపోతున్న ప్రజలు ప్రయాణికులు అనేకమంది ప్రతినిత్యం తిరుగుతూ మహిళలు రోడ్డు మీద వెళ్లాలి అంటే సిగ్గుతో తలవంచుకునే వెళ్తున్నారు ప్రతినిత్యం టీ దొరుకుతుందో దొరకదు కానీ సుజాతనగర్ ప్రధాన కూడలిలో మాత్రం రోడ్డుకు ఇరువైపులా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నప్పటికీ అధికారులు పెడచెవిన పెడుతున్నారు దీని మూలాన ఒక్కొక్కసారి ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో అనేక ప్రమాదాలు కూడా చోటు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని చెప్పుకోవాలి.కనీసం టూ వీలర్ పార్కు చేయటానికి కూడా స్థలం లేకుండా పోయింది.ఆర్ అండ్ బి రోడ్డు సెంటర్ నుండి 55, 60 అడుగుల వెడల్పు కలిగి ఉండాలి,అలాగే ఐదు అడుగులు బఫర్ జోన్ వదిలి ఫుట్పాత్ వెనుక భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ లు ఉంటాయి.కాని ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా షాపులు మొత్తం కూడా రోడ్డుమీద పెట్టి వ్యాపార విక్రయాలు కొనసాగిస్తున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు నమ్మకు నీరు పెట్టినట్లుగా అధికారులు ఉంటున్నారట దీనికి సంబంధించిన ఏ అధికారి కనీసం పట్టించుకోకపోవడం దారుణమని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు కిరువైపులా ఉన్న వ్యాపారస్తులకు అవగాహన కల్పించి బఫర్ జోన్ లో వ్యాపారాలు చేయకుండా చూడాలని దీని ద్వారా ప్రమాదాలు వాహన ప్రమాదాలం నియంత్రించవచ్చని ప్రజలు కోరుతున్నారు

## నిమ్న వర్గాలకు అండగా జాతీయ ఎస్సీ కమిషన్!!

● ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందిలా చర్యలు తీసుకోవాలి ● ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో ప్రజలకు సేవ చేయాలి ● ఎస్సీ కార్పోరేషన్ పరిధిలోని లబ్ధిదారులకు పారదర్శకంగా పథకాలు అందించాలి ● వివిధ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందించాలి ● జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాం చందర్






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**నిమ్న వర్గాలకు జాతీయ ఎస్సీ కమిషన్ అండగా నిలుస్తుందని జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రాం చందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎన్.టి.పి.సి.లోని మిలీనియం హాలులో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు రాం చందర్. ఈ సందర్భంగా ఆయన రివ్యూ మీటింగులో మాట్లాడుతూ....ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా కీలకమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి శాఖల వారీగా పథకాల అమలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అర్హులను మాత్రమే ఎంపిక చేసి వారికి లబ్ది చేకూరేలా చూడాలని, ప్రభుత్వ నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కట్టుదిట్టంగా పాటించాలని ఆదేశించారు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఎస్సీలకు రావాల్సిన హక్కులు వారికి అందుతున్నాయా లేదా పరిశీలించి సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్ ల్యాండ్స్ పట్టాలు అందించే అవకాశంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి తగిన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో సకాలంలో పరిష్కరించాలని, వీటిపై పార్లమెంట్ 2018లో 18 ఏ సెక్షన్ కింద ఎస్సీలు అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలోని ఎన్టీపీసీ, సింగరేణి వివిధ ప్రాజెక్టుల కింద జరిగిన భూసేకరణలో దళితులకు న్యాయమైన పరిహారం తప్పనిసరిగా అందజేయాలని, పరిహారం అందించిన తర్వాత మాత్రమే భూ బదలాయింపులు జరగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, ఇరు జిల్లాల డీసీపీలు, ఏసీపీలు, రెవెన్యూ డివిజన్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుండే సామాజిక స్పృహ తో ఎదగాలి

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల మసీద్ బండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం వారి బృందం కార్పొరేటర్ ని శాలువా కప్పి షీల్డ్ బహుకరించి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన డివిజన్ లోగల సురభి కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ అండ్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించబడిన ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన చదువులు చదవడానికి దోహదపడుతున్నారని చదువు పట్ల తమకున్న అపారమైన ప్రేమ, గౌరవమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు బాగా పనిచేస్తున్నాయని నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో చదువుతోపాటు క్రమశిక్షణ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో పటిష్టంగా పనిచేస్తున్నాయని అన్నారు. చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించుకోవాలని అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థి దశ నుండి సామాజిక స్పృహ లక్ష్యాలను అలవర్చుకోవాలని, ఇతరులకు సహాయపడే గుణమును పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల ఎంఈఓ వెంకటయ్య, సదానంద యాదవ్,ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఉమాదేవి,పీ.ఆర్.టి.యు టి.ఎస్ జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, అధ్యక్షులు రాఘవేందర్,మండల పీ.ఆర్.టి.యు టి.ఎస్ అధ్యక్షులు హనుమంతు,ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,దర్గా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు,శేర్లింగంపల్లి కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి,కొండాపూర్ పాఠశాల మాజీ హెడ్మాస్టర్ పల్లె అనంతరెడ్డి,యూసుఫ్,సురభి కాలనీ ఎంపీపీఎస్ హెచ్ఎం పాండురంగారెడ్డి,కొండాపూర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## గరీబుకా ఆద్మీ నరేంద్ర మోడీ!!

● గరీబ్ కళ్యాణ్ ద్వారా నిరుపేదలకు 5 కిలోల సన్నబియ్యం ● ప్రతి రేషన్ షాపులో ప్రధాని మోడీ చిత్రపటం ఉంచాలి ● సొమ్ము ఒకరిది, సోకు మరొకరిది అన్నట్లుగా కాంగ్రెస్ ప్రచారం ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**గరీబుకా ఆద్మీ నరేంద్ర మోడీ అని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు మంగళవారం అంతర్గాం మండలంలోని వివిధ గ్రామాల రేషన్ దుకాణాలను సందర్శించారు సంధ్యారాణి. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..... కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచి ఇప్పటివరకు కూడా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి ఒకరికి 5 కిలోలు చొప్పున సన్న బియ్యం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం అన్ని ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సొమ్మొకరిది సోకు ఒకరిది అన్నట్లుగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకోవడం అత్యంత సిగ్గుచేటు అయిన విషయమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో బీజేపీ కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## రాజకీయ విలువలకు నిలువెత్తు సాక్ష్యం వాజ్ పాయ్

***వైభవోపేతంగా రంగా రెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం***



**శేరిలింగంపల్లి,ఎప్రిల్ 8 (వార్తాప్రభ):**ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఎం.ఈ రెడ్డి గార్డెన్స్ లో మాననీయ భారతరత్న "అటల్ బిహారీ వాజపేయ్ శతజయంతి ఉత్సవాలు మరియు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా నూతన అధ్యక్షులు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య,ఏవిఎన్ రెడ్డి,అంజి రెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంచార్జి రవికుమార్ యాదవ్,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి,మనసురాబాద్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి,కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్,గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాననీయ భారతరత్న అటల్ బిహారీ వాజపేయ్ మన దేశానికి ఆదర్శంగా నిలిచారు..దేశం పట్ల ఉన్న ఆయన అంకితభావం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. ఆయన నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇలాంటి మహనీయుల జయంతిని జరుపుకుంటున్నతరుణంలో,నూతన అధ్యక్షుడు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తున్నది ఒక శుభ సంకేతం. ఆయన నాయకత్వంలో రాబోయే రోజుల్లో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తలకు ఉత్తేజం కలుగుతుందని ఆశిస్తున్నాను. పార్టీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, సమాజానికి సేవ చేయాలని కోరుకుంటున్నాను కష్టపడిన వారికి తగిన పదవులు వరిస్తున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా ఎల్.బి నగర్,శేరిలింగంపల్లి నియోజవర్గాలలో విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. సమస్య ఏదైనా కావచ్చు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై ఉండాలన్నారు,మీకు అండగా మేమున్నామని పోరాడి గెలుదామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు వసంత కుమార్ యాదవ్,మాదాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,శేరిలింగంపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయక్,మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి,నరేందర్ రెడ్డి,మనుభూషణ్,సీనియర్ నాయకులు మహిళా మోర్చా నాయకులు,బీజేవైఎం నాయకులు,ఎల్బీనగర్ మరియు శేరిలింగంపల్లి పరిధిలోని రాష్ట్ర నాయకులు,డివిజన్ నాయకులు,బీజేపీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కూలినా.. పతనమైనా.. తగ్గేదేలే అంటున్న ట్రంప్

ప్రపంచ మార్కెట్లు కుప్పకూలుతున్నప్పటికీ, టారిఫ్‌లను నిలిపివేసే ఆలోచన లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్య లోటును పరిష్కరించడానికి ఈ చర్యలు అవసరమని ఆయన సమర్థించుకున్నారు. కొన్నిసార్లు అనారోగ్యాన్ని నయం చేయడానికి చేదుగా ఉన్నా మందులు వేసుకోవాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.ట్రంప్ తన విధానంలో ఎటువంటి మార్పు ఉండదని తేల్చి చెప్పారు. అయితే వాణిజ్య సమస్యలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికే పలు దేశాధినేతలతో ఆయన చర్చలు జరిపారు. భారత్ కూడా అమెరికాతో ఈ విషయంలో సంప్రదింపులు జరుపుతోంది.గత వారం ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల కారణంగా ప్రపంచ మార్కెట్లలో తీవ్రమైన ఒత్తిడి నెలకొంది. ఆర్థిక మాంద్యం వస్తుందనే భయాలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "ప్రపంచ మార్కెట్లు పతనమవ్వాలని నేను కోరుకోలేదు. కానీ కొన్నిసార్లు సమస్య పరిష్కారం కోసం మందులు తీసుకోవాల్సి ఉంటుంది. చాలా మంది నేతలతో మాట్లాడాను. వాణిజ్య లోటు పరిష్కారమయ్యే వరకు టారిఫ్‌లపై చర్చించే ప్రసక్తి లేదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. చైనా, యూరోపియన్ యూనియన్‌లతో ఉన్న భారీ వాణిజ్య లోటుకు టారిఫ్‌లే సరైన పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు.తన చర్యల వల్ల అమెరికాలోకి బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. గతంలో బైడెన్ పాలన సరిగా లేకపోవడం వల్లే ఇతర దేశాల మిగులు పెరిగిపోయిందని ఆయన విమర్శించారు. టారిఫ్‌ల విషయంలో భారత్‌తో సహా 50 దేశాలు అమెరికాతో చర్చలు జరుపుతున్నాయని సమాచారం.ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం ఈ వారం కూడా మార్కెట్లపై కొనసాగుతోంది. సోమవారం ఆసియా మార్కెట్లు భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. జపాన్ యొక్క నిక్కీ సూచీ ఒక దశలో 8 శాతం వరకు పతనమైంది. ప్రస్తుతం 6 శాతం నష్టంతో ట్రేడవుతోంది. తైవాన్ సూచీ 9.61 శాతం, దక్షిణ కొరియా కోస్పి 4.14 శాతం, చైనా షాంఘై సూచీ 6.5 శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 3.82 శాతం నష్టపోయాయి.అమెరికా ఫ్యూచర్ స్టాక్స్ కూడా నష్టాల్లో ఉన్నాయి. డోజోన్స్ 2.2 శాతం క్షీణించింది. దీనితో సోమవారం అమెరికా మార్కెట్లు కూడా భారీగా పతనమయ్యే అవకాశం ఉంది. ఇక భారత గిఫ్ట్ నిఫ్టీ 900 పాయింట్లకు పైగా పడిపోయింది. దీనివల్ల దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా భారీ నష్టాలను చవిచూసే అవకాశం ఉంది.ట్రంప్ యొక్క దృఢమైన వైఖరి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. అయితే ప్రస్తుత పరిస్థితులు మాత్రం ఆందోళనకరంగానే ఉన్నాయి.

## నగరంలో అర్ధరాత్రి వాహనాలు తనిఖీ..... పోలీసులు



**మచిలీపట్నం ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేసవికాలం సమీపించడంతో నగరంలో దొంగతనాలు తీవ్రమయ్యాయి. దీన్ని సీరియస్ గా తీసుకున్న కృష్ణాజిల్లా పోలీసులు బందర్ డి.ఎస్.పి రాజు ఆధ్వర్యంలో నగరంలోకి బయట నుండి అపరిచిత వ్యక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అర్ధరాత్రి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల నుండి సమాచారం సేకరిస్తున్నారు. రాత్రిపూట తాగి డ్రైవ్ చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దంటూ వాహనదారులను పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి పెద్ద ఎత్తున పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

## కృష్ణ మిల్క్ యూనియన్ పై కొడాలి ప్రమీల ఆరోపణలు అవాస్తవం

### మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు ఖండన



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 8: (వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, అలాగే కొందరు ఉద్యోగులపై కొడాలి ప్రమీల అనే మహిళ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆమె ఎప్పుడూ తమ సంస్థలో పనిచేయలేదని కృష్ణ మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు చెప్పారు. మంగళవారం పాల ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడాలి ప్రమీల యూనియన్ చైర్మన్ తో పాటు కొంతమంది ఉద్యోగుల పేర్లు ప్రస్తావించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఆమె అసత్య ఆరోపణలపై పోలీసు ఉన్నతాధికారులకు కూడా తమ చైర్మన్ ఆంజనేయులు, కొంతమంది కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారని చెప్పారు. కృష్ణ మిల్క్ యూనియన్ లో పనిచేసే మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రత ఉందని, మహిళల సమస్యలపై గ్రీవెన్స్ రెసిడ్రెల్స్ కమిటీ కూడా ఎప్పటి నుండో పనిచేస్తుందని చెప్పారు. ఈ కమిటీకి ఎటువంటి ఫిర్యాదు అందలేదని అన్నారు. అలాగే తమ సంస్థ రికార్డులను పరిశీలించగా కొడాలి ప్రమీల అనే మహిళ ఎప్పుడూ తమ సంస్థలో పనిచేయలేదని స్పష్టమైందని చెప్పారు. ఇటువంటి అసత్య ఆరోపణల ద్వారా సంస్థ ప్రయోజనాలను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# ఆంధ్ర రాష్ట్రంలో ఆర్చరీ విద్యను అగ్రస్థానంలో నిలబెట్టిన చెరుకూరికి న్యాయం చేయాలి.

### నిరవధిక దీక్షకు విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మద్దతు.




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎంతోమంది ఆర్చరీ క్రీడాకారులను అందించిన చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షులు మరియు చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ కి న్యాయం చేసి ఆదుకోవాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా కోరారు. సోమవారం ఉదయం నుండి చెరుకూరి ఓల్గా అకాడమీలో చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని సందర్శించి విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకత్వం సంఘీభావం తెలియజేసినది, ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ 2019 సంవత్సరాల కాలంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతోమంది ఆర్చరీ క్రీడాకారులను అందించి రాష్ట్రానికి దేశానికి పేరు తెచ్చేందుకు కృషిచేసిన ఓల్గా ఆర్చరీ అకాడమీకి అంతర్జాతీయ ప్రమాణాలతో వసతులు కల్పించి, మెరుగైన శిక్షకులను ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ద్వారా అందించి, వారికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, చెరుకూరి సత్యనారాయణకి సొంత ఇంటి నిర్మాణం చేయించి, గౌరవంగా జీవించేందుకు తగిన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ ఆదేశాలు నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. ఆనాటి ఆదేశాలకు సంబంధించిన కనిపించటం లేదని చెప్పటం దుర్మార్గమని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేసేందుకు శాప్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘీభావం తెలియజేసిన వారిలో యూనియన్ అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పై మరో పిడుగు వేసింది....

- శ్రీరామనవమి మరోసటి రోజే ప్రజల నెత్తిన గ్యాస్ బండ ధరల భారం పెంపు...
- పెంచిన ధరలు తగ్గించాలని సీపీఐ నాయకులు నిరసన ప్రదర్శనలు







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ ప్రజలపై కేంద్రం బాదుడంటూ గ్యాస్ ధరలు పెంపు.ఎల్పీజీ సిలిండర్ పై 50 రూపాయలు భారం మోపినందున వినియోగదారుల్లో నిరసన వ్యక్తం చేస్తుండగా వారికి అండగా సీపీఐ నాయకులు నిరసన బాట పట్టారు. సిపిఐ విజయవాడ నగర సీపీఐ సమితి . ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తమదైన శైలిలో కేంద్ర ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. దేశ ప్రజలంతా శ్రీరామనవమి పండుగను జరుపుకున్న మరుసటి రోజే కేంద్రం మరో దేశ ప్రజల పై మరో పిడుగు వేసిందని సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఊహించని షాకిచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.నాన్-ఉజ్వలతో పాటు ప్రధాన్ మంత్రి ఉజ్వల లబ్ధిదారులు పొందుతున్న ఎల్పీజీ సిలిండర్లపై కూడా రూ.50 రూపాయలు పెంచారు.ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లపై పెంచిన ధరలు ఏప్రిల్ 8, 2025 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రకటించింది. 14.2 కేజీల ఎల్పీజీ సిలిండర్ 825.50 రూపాయల నుంచి 875 .50 రూపాయలకు పెరిగింది.ఉజ్వల పథకానికి కూడా వర్తిస్తుందని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఒకేసారి రూ.50 పెంచి ప్రజల నెత్తిన పెద్ద భారం వేశారు.. ఇప్పటికే నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అంటిన్నాయి.ఇంటి పన్ను, నీటి పన్ను, ఇలా పన్నులతో సామాన్య ప్రజల పై భారం పెరిగింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పోటీ పడి ప్రజల పై భారాలు వేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ధరలను పెంచకుండా ఉండాలి.పెంచిన ధరలను వెంటనేఉపసహంరించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని వారు హెచ్చరించారు.

# బాబ్బూరి గ్రౌండ్లో ఘనంగా ప్రారంభమైన శ్రీవారి వైభవోత్సవ సహిత హనుమాన్ చాలీసా సమాపనోత్సవాలు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణ నది తీరాన శ్రీ వైష్ణవ మహాదివ్య క్షేత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీవారి వైభవోత్సవ సహిత హనుమాన్ చాలీసా సమాపనోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి...ఈ నెల 13 వ తేదీ వరకు శ్రీవారి వైభవోత్సవ సహిత హనుమాన్ చాలీసా సమాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి దూపుగుంట్ల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణతీరానా బబ్బురి గ్రౌండ్స్ లో నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసి శ్రీవారి ఉదయాస్తమాన సేవలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. కృష్ణ నది తీరాన శ్రీ వైష్ణవ మహాదివ్య క్షేత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీవారి వైభవోత్సవ సహిత హనుమాన్ చాలీసా సమాపనోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా నగరంలోని బబ్బూరి గ్రౌండ్స్ లో శ్రీ వైష్ణవ మహాదేవ క్షేత్ర సేవ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి దూపుగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.... పెనుమాక గ్రామంలో కల శ్రీ వైష్ణవ మహాదేవ క్షేత్రంలో 365 రోజులపాటు 365 రోజులపాటు అఖండ శ్రీ హనుమాన్ పారాయణ కార్యక్రమం నిర్వహించమన్నారు. ముగింపు కార్యక్రమానికి సంకేతంగా బాబూరి గ్రౌండ్స్ లో ఈ నెల 7 నుండి 13 వ తేదీ వరకు 50 వేల మంది భక్తులతో హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేశామన్నారు. శ్రీవారి నమూనా ఆలయాన్ని రూపొందించి తిరుమల తరహాలో ఉదయాస్తమాన సేవలు నిర్వహిస్తున్నామని అన్నారు. . ఏడాది పాటు నిర్విరామంగా హనుమాన్ చాలీసా పారాయణం చేసిన భక్తులను అయోధ్య రామమందిర దర్శనానికి తీసుకువెళ్తామని చెప్పారు.అనంతరం ప్రముఖ గాయకులు ఎం.ఎస్ రామారావు మనువడు ఎం.ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటల నుండి 8 గంటల వరకు సుందరకాండ, హనుమాన్ చాలీసా పారాయణం చేస్తామని వివరించారు.శ్రీవారి నమూనా ఆలయాన్ని రూపొందించి తిరుమల తరహాలో ఉదయాస్తమాన సేవలు నిర్వహిస్తూ శ్రీ వైష్ణవ మహాదేవ క్షేత్ర సేవ సంఘం ఇంతటి బృహత్తర కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు.

# శ్రీ బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో చైత్ర మాస కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం,ఇంద్రకీలాద్రిపై మంగళ వారం చైత్ర మాస కళ్యాణ బ్రహ్మోత్సవములలో మొదటి రోజు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల8 నుండి తేది. 13. తేదీ వరకు జరిగే శ్రీ దుర్గామల్లేశ్వరుల చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి రోజైన మంగళవారం ఉదయం 8 గంటల నుండి శ్రీ దుర్గా మల్లేశ్వరులకు మంగళ స్నానాలు, వధూవరులుగా అలంకరించడం జరిగింది.సాయంత్రం 4 నుండి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, అఖండ దీప స్థాపన, కలశారాధన,



బలిహరణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం కార్యక్రమాలు వైభవం గా జరిగాయి.బ్రహ్మోత్సవ వాహన సేవల్లో భాగంగా...సాయంత్రం 5 గంటలకు - మల్లేశ్వర మహామండపం నుండి శ్రీ దుర్గా మల్లేశ్వరుల వెండి పల్లకి సేవ ప్రారంభించారు.సంప్రదాయ కళలైన తప్పెట్లు, కోలాట నృత్యములు, తాళం భజన కళాకారుల ప్రదర్శలు ముందు సాగుతుండగా, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ దుర్గా మల్లేశ్వరుల వెండి పల్లకివాహనసేవ కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్త పేట, మెయిన్ బజారులలో భక్త కోటిని అనుగ్రహిస్తూ ఊరేగింపు సాగుతుంది.ఆది దంపతులు వేంచేసిన పల్లకి ముందు భక్తులు రహదారులను పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు,కొబ్బరికాయలు సమర్పించి, జయ జయ ధ్వానాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ స్థానా చార్య శివ ప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు శ్రీ కోట ప్రసాద్, అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి రైతులను ఆదుకోవాలి - రైతు సంఘం.



**రెడ్డిగూడెం ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :రెడ్డిగూడెం మండలంలో సోమవారం సాయం త్రం వచ్చిన గాలి వానకు నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు దెబ్బతిన్న మామిడి తోటలు, రాలిన మామిడి కాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యం మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి లో వచ్చిన మార్పులు తెగుళు వలన చాలా వరకు మామిడి రైతులు నష్టపోయారని, ఎకరాకు సుమారు 30 - 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు సోమవారం నాడు వచ్చిన గాలి వానకు కాయలు రాలి పోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారని కనుక ప్రభుత్వం ఉదార స్వభావం కలిగిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, బాబు, రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దోమల నివారణకు యాంటీ మలేరియా ఆపరేషన్లు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో ప్రజలకు దోమ కాటు వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు విజయ వాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నగరంలో బయాలజీ సూర్యకుమార్ ఆధ్వర్యంలో యాంటీ లార్వే ఆపరేషన్స్ ను విస్తృతంగా చేపడుతున్నారు. మలేరియా సిబ్బంది. సోమవారం ఉదయం 59వ వార్డు గంగనమ్మ గుడి కలవర్ట్ వద్ద షాగింగ్, యం ఎల్ ఆయిల్ స్ప్రే, ఏలూరు కాలువ సెంటర్ వద్ద ట్రక్సర్ మెషిన్ తో కాలువలోని వ్యర్థాలను శుభ్రపరిచారు. 30 వ రామకృష్ణాపురం,57 వ డివిజన్, కొత్త రాజరాజేశ్వరి పేట బుడమేరు కాలువ నందు గుర్రపుడెక్కులను బొట్ల సహాయంతో మలేరియా సిబ్బంది పరిశుభ్రపరిచారు. నీటి నిలువలు ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. నీరు నిల్వ ఉన్నచో దోమ పుట్టుకకు కారణమవుతుందని ఎప్పటికప్పుడు యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహిస్తూ ప్రజలకు దోమ కాటు వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారని ఇంచార్జి కమిషనర్. అన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వ రస్వామి వార్ల దేవస్థానం,ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వరుల సన్నిధిలో అన్న ప్రసాదం వితరణ నిమిత్తం తిరుపతికి చెందిన జి.పవన్ కుమార్ రూ 1లక్ష 1వేయి 116 లు విరాళం అందించారు.మంగళవారం ఉదయం దేవస్థానమునకు విచ్చేసి విరాళం అందించారు.ఈ సందర్భంగా దాతకు, కుటుంబీకులకు శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేసి, చిత్రపటం, ప్రసాదాలను దేవస్థానం ప్రధాన ఆలయం ఇన్స్పెక్టర్ శ్రీ నాధురామ్ రెడ్డి అందించారు.

## వైసీపీ పాలనలో తెదేపా నాయకులపై బనాయించిన అక్రమ కేసులు

### హమ్మయ్య కేసులు నుండి తెదేపా నాయకులకు విముక్తి

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్ ఎన్నికల సమయంలో తెదేపా బ్యానర్లను తొలగిస్తున్న సిబ్బందిని నిగ్గ తీసిన తెదేపా నాయకులపై ఆనాడు బనాయించిన అక్రమ కేసులు నుండి నేడు తెదేపా నాయకులకు విముక్తి లభించింది. తెలుగుదేశం లతో పాటు వైసిపి బ్యానర్లు కూడా తీయమని అడిగినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు పై అక్రమ కేసులు బనాయించారు.మాజీ మంత్రి ఎల్లంపల్లి శ్రీనివాస్ కార్పొరేటర్ చైతన్య రెడ్డి ప్రోత్సాహంతోనే కార్పొరేషన్ సిబ్బందిని ద్వారా అక్రమ కేసులు పెట్టి ఈ రోజు వరకు కోర్టు చుట్టూ తిప్పారు .. న్యాయస్థానంలో జడ్జి గ ఈ అక్రమ కేసులు ఈరోజు కొట్టి వేయడం జరిగింది.ఈ కేసులో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య , డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య , బ్రాహ్మణ ఫ్రంట్ అధ్యక్షులు శివశర్మ , మైనార్టీ నాయకులు షేక్ బాజీ తదితరులు పై ఈరోజు కేసు కొట్టివేశారు.



# అమరావతిలో కేంద్ర విదేశాంగశాఖ ప్రాంతీయకార్యాలయం ఏర్పాటు కానుంది- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

- ఆధునీకరించిన పాస్ పోర్ట్ సేవా కేంద్రం, నూతన ప్రాంతీయ పాస్ పోర్ట్ కేంద్రాలు ప్రారంభం
- ఈ కేంద్రాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్
- కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ను సన్మానించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వికసిత్ భారత్ 2047లో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పాస్ట్ పోర్ట్ కార్యాయాలన్నీ ఆధునీకరణతో కార్పొరేట్ ఆఫీసులుగా తయారు అవుతున్నాయి. ప్రధాన మంత్రి మోదీ సహకారంతో ఎపి కూడా అభివృద్ధి వైపు పయనిస్తుంది. రాబోయే కాలంలో అమరావతిలో కేంద్ర విదేశాంగశాఖ ప్రాంతీయకార్యాలయం ఏర్పాటు కానుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. విజయవాడ లో పాస్ పోర్ట్ సేవా కేంద్రం, రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు , గద్దె రామ్మోహన్ రావు , వై.సుజనా చౌదరి, జాయింట్ సెక్రటరీ(పి.సి.పి), అండ్ సిపివో డాక్టర్ కె.జె.శ్రీనివాస్, రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ కె.శివహర్ష పాల్గొన్నారు. ఈ కార్యాలయాలను ప్రారంభించేందుకు పాస్ పోర్ట్ సేవా కేంద్రానికి విచ్చేసిన కేంద్ర విదేశీ వ్యవహారాల,పర్యావరణం, అటవీ, వాతావరణ శాఖ సహాయ మంత్రి మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకటంతో పాటు శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. అనంతరం ఆధునీకరించిన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తో కలిసి ప్రారంభి, శిలాఫలకం ఆవిష్కరించారు. ఆ తర్వాత స్టాలిన్ సెంట్రల్ మాల్ లోని నాలుగవ అంతస్తులో రీజనల్ పాస్ పోర్ట్ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ లో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పాస్ పోర్ట్ తీసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్పొరేట్ ఆఫీసులకు ధీటుగా ప్రాంతీయ పాస్ పోర్ట్ కేంద్రాన్ని తీర్చిదిద్దిన రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ కె.శివహర్షను కొనియాడారు. వైజాగ్ లో పాస్ పోర్ట్ సేవా కేంద్రం వుండటంతో పాస్ పోర్ట్ జారీ కావటంలో ఆలస్యం జరిగేదని, ఇకపై ఆలస్యం వుండదని వారం పదిరోజుల్లో పాస్ పోర్ట్ జారీ అవుతుందన్నారు. వైజాగ్ తో పాటు విజయవాడ లో కూడా పాస్ పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి రావటం ఈ ప్రాంతం ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. పాస్ పోర్ట్ కోసం ప్రతి రోజు 600 నుంచి 2000 మంది దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం 3లక్షల పాస్ పోర్టులు ఈ కార్యాలయం నుంచే మంజూరు అవుతున్నాయన్నారు. అలాగే అమరావతి ప్రాంతంలో కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ వారు ప్రాంతీయ కార్యాలయం ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ధన్యవాదాలు తెలిపారు.

## వాగు ఆక్రమణ ఆపాలంటూ గ్రామస్తుల వినతి.

***భారీ వర్షాలు సంభవించినప్పుడు వాగు నుండి కాంతమ్మ చెరువుకు వెళ్ళే వరద నీరు ఇళ్లల్లోకి చేరుతుందని ఆవేదన***



**నూజివీడు:ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు మండలం, సుంకొల్లు గ్రామంలో వాగు ఆక్రమణకు గురవుతుందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సమీపంలోని కొండగట్టు నుండి గ్రామంలోని కాంతమ్మ చెరువుకు వర్షపు నీరు వెళ్ళే వాగును పూడ్చి రహదారిగా మార్చడంతో పాటు కొంతమంది వాగును ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, వాగు ఆక్రమణ జరగడంతో భవిష్యత్తులో తాము అనేక విధాలుగా నష్టపోతామని గ్రామస్తులు భావిస్తున్నారు. వాగు ఆక్రమణ జరుగుతున్న సమయంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించినా అధికారులు స్పందించలేదని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. అర్జీ రూపంలో నూజివీడు మండల తహసీల్దారుకు వినతిపత్రం అందించగా, వాగు ఆక్రమణ తాము ఆపలేమని, దానికి సరిహద్దులు మాత్రమే తాము నిర్ణయిస్తామని తహశీల్దారు చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికే ఈ వాగు కొంతమేర ఆక్రమణకు గురయ్యిందని, కొందరు గ్రామస్తులు వాగును పూడ్చి, ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకున్నారని, ఇప్పుడు పూర్తిగా లేకుండా పోతే వర్షాకాలంలో వరద నీరు ఇళ్లల్లోకి వచ్చి తాము అన్నివిధాలుగా నష్టపోతామని గ్రామస్తులు వాపోతున్నారు. సుమారు 1 కిలో మీటరు మేర వాగు ఆక్రమణకు గురి అవుతుందని, వాగు ఆక్రమణలు అరికట్టాల్సిన రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేస్తే స్పందించలేదని పలువురు గ్రామస్తులు ఆరోపించారు. భవిష్యత్ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని వాగు ఆక్రమణకు గురికాకుండా తక్షణమే ఆపి, దానిని అభివృద్ధి చేసి తాము ముంపుకు గురికాకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శ్రీ తిరుపతమ్మ సన్నిధిలో నందిగామ ఏసీపీ తిలక్..



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 8( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో నంది గామ ఏసీపీ తిలక్ మంగళ వారం శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని నందిగామ ఏసీపీ తిలక్ దర్శించుకున్నారు. వారికి దేవస్థానం తరపున పట్టు వస్త్రములు, అమ్మవారి ఫోటో మరియు వేద ఆశీర్వచనము, శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగినది.

## కాస్త యోచించు!



కోపంలో సమాధానం
ఆనందంలో వాగ్దానం
ఆలోచించి ఇవ్వాలోయ్!
లేకపోతే ఇబ్బందులోయ్!
పెద్దవారి వ్యవహారాల్లో
అనవసరమైన విషయాల్లో
జోక్యం చేసుకోరాదోయ్!
మనశ్శాంతి కోల్పోరాదోయ్!
పొరుగువారి రహస్యాల్లో
చూడ చక్కని కాపురాల్లో
ఎప్పుడు వేలు పెట్టరాదోయ్!
నిప్పులు కూడా పోయరాదోయ్
ప్రక్కవారి సంతోషాల్లో
వారి వారి జీవితాల్లో
నీళ్లు కుమ్మరించరాదోయ్
ప్రవేశించరాదోయ్

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

# మద్యం స్కాంపై సీఐడీ విచారణ వేయగానే తాడేపల్లిలో పైళ్లు తగులబెట్టారు

**మద్యం షాపుల ముందు టీచర్లను కాపలా పెట్టిన ఘనత జగన్ రెడ్డిది**
**- వైసీపీ లిక్కర్ స్కాం బయటపెట్టి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్**



**మచిలీపట్నం ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో పేదల రక్తాన్ని తాగిన వైసీపీ నేతలు నేడు మద్యం వ్యాపారంలో ఏదో జరిగిపోతోందని వాగుతుంటే ఆశ్చర్యంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. మచిలీపట్నం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైసీపీ మద్యం కుంభకోణంపై విచారణ వేగవంతం కావడంతో ప్రజల దృష్టి మరల్చమని వచ్చిన ఆదేశాల మేరకు మీడియా ముందుకు స్క్రిప్ట్ తీసుకొచ్చి ఏదేదో వాగుతున్నాడన్నారు. మద్యం దోపిడీ లక్ష్యంతో గతంలో ఎక్సైజ్ శాఖను నాశనం చేశారు. ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో రూ.50 ఉండే క్వార్టర్ రూ.200కి అమ్మి ప్రజల్ని దోచుకున్నారు. మద్య నిషేధం చేస్తానన్న జగన్ రెడ్డి ఐదేళ్లలో ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మద్యం దోపిడీకి ఎవరూ అడ్డు రాకుండా ఉండేందుకు డిస్టిలరీలను బెదిరించి, భయపెట్టి హస్తగతం చేసుకున్నారని తెలిపారు. మొత్తం కుంభకోణంపై సీఐడీ విచారణ జరుగుతోందని, ప్రతి ఒక్కరి పాత్రను బట్టబయలు చేసి చూపిస్తాం. తప్పు చేయనపుడు ముందస్తు బెయిల్ కోసం ఎందుకు ప్రయత్నిస్తున్నారు? ఫైళ్లు ఎందుకు తగులబెట్టారు?వైసీపీ నేతలు ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజల్ని మభ్యబెట్టాలని చూసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బెల్టు షాపుల గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలు.. గత ఐదు సంవత్సరాలు కొన్ని మండలాల్లో మద్యం షాపులే లేకుండా చేసి బెల్టు ఏర్పాటు చేయడం వాస్తవం కాదా అని నిలదీశారు. దేశం మొత్తం దొరికే మద్యం బ్రాండ్లను ఏపీ నుండి తరిమేశారు. కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దారు. ఇదే అదనుగా కొంత మంది సరిహద్దు రాష్ట్రాల నుండి మద్యాన్ని అక్రమంగా రవాణా చేసి జేబులు నింపుకున్నారు. ఫలితంగా రాష్ట్ర ఆదాయం ఘోరంగా పడిపోయింది. 2019 నాటికి తెలంగాణతో పోలిస్తే ఎక్సైజ్ ఆదాయం వ్యత్యాసం రూ.4 వేల కోట్లు ఉండగా, 2024 నాటికి రూ.42 వేల కోట్లకు చేర్చారు.కూటమి అధికారంలోకి వచ్చాక అత్యంత పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపును నిర్వహించింది. 90 వేల దరఖాస్తులు రాగా, రూ.1800 కోట్ల ఆదాయం దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి వచ్చింది. మరోవైపు ఎన్నికల హామీ మేరకు గీత కులాలకు 340 మద్యం షాపుల్ని కేటాయించాం. 350కి పైగా నాణ్యమైన మద్యం బ్రాండ్లను తీసుకొచ్చాం. మరోవైపు మద్యం క్వాలిటీని 13 రకాలుగా పరీక్షించిన తర్వాతే షాపులకు తరలిస్తున్నాం. ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో డిస్టిలరీ నుండి బయటకొచ్చినప్పటి నుండి వినియోగదారుడికి చేరే వరకు ప్రతి బాటిల్ ట్రాక్ చేసేలా ఏర్పాటు చేశాం. గతంలో జగన్ రెడ్డి తరిమేసిన బ్రాండ్లను ఏపీకి తీసుకొచ్చాం. ఫలితంగా సరిహద్దుల నుండి మద్యం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాం.రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఆర్థికాభివృద్ధిలో దేశంలోనే ఏపీని రెండో స్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. పి4 కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. 74ఏళ్ల వయసులోనూ చంద్రబాబు నాయుడు కాళ్లకు చక్రాలు కట్టుకుని దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులు తీసుకొస్తున్నారు. పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాలు కల్పించేందుకు తపిస్తున్నారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలోని మానవ వనరుల ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మంత్రి నారా లోకేశ్ శ్రమిస్తున్నారు. ఇలాంటి మంచి పనుల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు కొంత మంది స్క్రిప్ట్ పట్టుకుని మీడియా ముందు దుష్ప్రచారం చేస్తున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఆరోపణలు చేసినా.. రాష్ట్ర అభివృద్ధే మాకు తొలి ప్రాధాన్యం. అదే సమయంలో తప్పు చేసిన ఏ ఒక్కరిని కూడా వదిలి పెట్టే ప్రశక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ: జెసి.రాహుల్ మీనా




**కాకినాడ,ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రబీ 2024-25 సీజనులో రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతుందని, ఈ ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులు అవసరమని చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు.కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ, పెద్దాపురం డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియలో పాల్గొంటున్న సాంకేతిక నిపుణులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు, వెహికల్ మూమెంట్ అధికారులు, కస్టోడియన్ అధికారులకు,మండల వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీ రాహుల్ మీనా హాజరై సిబ్బందికి ధాన్య సేకరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్లో రైతుల నుంచి ధాన్యం సేకరణకుగాను 225 ధాన్యము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సాంకేతిక నిపుణులు, డేటా ఎంట్రీ అపరేటర్లను నియమించడం జరిగిందన్నారు.ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు కస్టోడియన్ అధికారులను కూడా నియమించడం జరిగిందని జేసీ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సాధారణ రకం క్వింటాకు రూ.2,300, ఏ గ్రేడ్ కు రూ.2,320 మద్దతు ధరగా ప్రకటించిందన్నారు. కనీస మద్దతు ధర కంటే తక్కువగా రైతులు ఎవరు ధాన్యం అమ్ముకోకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ అంతా ఆన్ లైన్ లో జరుగుతుందని, మధ్యవర్తులు దళారుల బారినబడి రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ప్రధానంగా ధాన్యం రైతులను దగ్గర నుంచి రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియలో అవసరమైన రవాణా,హమాలీలు, గోనె సంచులను రైతే ఏర్పాటు చేసుకున్నట్లయితే ధాన్యం సొమ్ముతో పాటు ఈ ఖర్చులు కూడా వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ రబీ సీజన్ నుంచి రైతులు తమ పంటను అమ్మకం కోసం రైతు సేవా కేంద్రాలకు వెళ్ళనవసరం లేకుండా 7337359375 వాట్సాప్ నెంబర్ ద్వారా రైతే నేరుగా షెడ్యూలింగ్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.రైతులు ఈ సదుపాయాలను వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. రైస్ మిల్లు నుంచి వచ్చే గోనె సంచులపై సదరు మిల్లుల కోర్టు ముద్రించి ఇవ్వబడుతుందన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సక్రమంగా సాగేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేసి,రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని జేసీ రాహుల్ మీనా సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం.దేవుల నాయక్,డిఎస్ వో సత్యనారాయణ రాజు, ఇతర పౌరసరఫరాల శాఖ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాట్యాచారిణి చరిష్మా దేవికి యువ నాట్యగురు పురస్కారం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8(వార్తా ప్రభ ప్రతినిధి):** సాంప్రదాయ మరియు కూచిపూడి నాట్యానికి సేవలందించిన కొండపల్లికి చెందిన నాట్య గురువు దాము చరిష్మా దేవికి ఘన సత్కారం లభించింది. శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్య సప్పా శివకుమార్ శిష్యురాలు దాము చరిష్మా దేవిని విజయవాడ గాంధీ నగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో యువ నాట్యగురు పురస్కారంతో సత్కరించారు. కొండపల్లి రైల్వే స్టేషన్ సెంటర్ లో చరిష్మా దేవి కూచిపూడి నృత్య శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువు నాట్య చార్య సప్పా శివకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి,



**రెడ్డిగూడెం ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :సోమవారం కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మైలవరం వైఎస్ఆర్సీపీ రైతు విభాగం మరియు పార్టీ నాయకులు కోరారు సోమవారం నాడు సాయంత్రం వచ్చిన తీవ్రమైన గాలి వర్షం కారణంగా మైలవరం, జీ కొండూరు, రెడ్డిగూడెం, చాట్రాయి, గంపలగూడెం, నూజివీడు, తిరువూరు, విస్సన్నపేట, ఏ కొండూరు మండలాల్లో మామిడి, వరి, మొక్కజొన్న, పంటలు తీవ్రంగా నష్టపోవడం కలిచి వేసిందని అసలే మామిడి రైతులు నల్లి మరియు ఇతర చీడపీడలతో కాపు సరిగా లేక అనేక వ్యయ ప్రయాసలు ఓర్చి నాణ్యమైన దిగుమతి కోసం పై మందులు రూపేణా లక్షల రూపాయిల ఖర్చుపెట్టి మధ్యవర్తులు దళారుల చెప్పే రేట్ తో ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్క మీద తాటి కాయ పడ్డట్టు ఈ గాలివాన రైతుల పంటను నెలపాలు చేసి రైతులని పూర్తిగా నష్టపరిచింది అని ఈ నష్టాన్ని పూర్తిగా ప్రస్తుత ఎంమ్మెల్యే లు ఎంపీ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకునేటట్టు రైతులకు తగిన నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రభుతాన్ని కోరాలని సదరు పంట నష్టాన్ని పరిశీలించినరు.మైలవరం వైయస్ ఆర్సీపీ రైతు విభాగం వైఎస్ఆర్సీపీ రైతు విభాగం అధ్యక్ష్యుడు ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి , మండల నాయకులు కత్తుల వెంకటరెడ్డి చాట్ల రాబర్ట్ , కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి , గుడిసె ప్రభాకరరెడ్డి , గుంటక వంశీకృష్ణ రెడ్డి , నాగులూరు సీనియర్ నాయకులు కలకుండా రామారావు , ఆలవాల శ్రీనివాసరెడ్డి , పైడమర్ల శ్రీనివాసరెడ్డి మరియు మిగిలిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల బృందం పరిశీలించి ఎకరానికి 25 వేల రుపాయులు దాళ్వా మరియు మొక్కజొన్న పంటలకు ఎకరాకు 10 వేలు నష్టపరిహారం ఇచ్చేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని అదే లివైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం గా ఉన్నట్టు అయితే రైతులకి తప్పకుండా ఈ విధంగా న్యాయం చేయించేలా చూసే వాళ్లమని ఇప్పటికైనా రూలింగ్ ప్రభుత్వం రైతుల కష్టాలు తగ్గించేలా చర్యలకు ఉపక్రమించాలి అని డిమాండ్ చేశారు.

## బీసీ, ఓసీ కార్పొరేషన్ల రుణాలకు ఇంటర్వ్యూలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పురపాలక సంఘం, ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయాల్లో బీసీ, ఓసీ కార్పొరేషన్ల రుణాలకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు అభ్యర్థులు వందల సంఖ్యలో తరలివచ్చారు. పురపాలక సంఘం, మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణాలు అభ్యర్థులతో నిండిపోయాయి. కొండపల్లి పురపాలక సంఘంలో నాలుగు బ్యాంకుల ప్రతినిధులు హాజరై అప్లికేషన్లు పరిశీలించారు. 360 మంది దరఖాస్తుదారులకు గాను 343 మంది హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన, ఏఈ మోహ్మీ గనియా, అధికారులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో.. 11 బ్యాంకుల ప్రతినిధులు హాజరై దరఖాస్తులు పరిశీలించారు. 596 దరఖాస్తుదారులకు గాను 425 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఎంపీడీవో సునీత శర్మ, అధికారులు పాల్గొన్నారు.

## లింగంపేట్ మండల్ లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కామారెడ్డి, ఏప్రిల్ 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో లింగంపేట్ పట్టణ కేంద్రం ఐలాపూర్ శెట్టిపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీటమేయాలని మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాలు మహిళలకు ఇవ్వడం జరుగుతుంది మహిళా సంఘాలు బలోపేతం కోసం కృషి చేయాలని దళారులకు ఎలాంటి తావు లేకుండా చూడాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి అన్నారు.

# బీసీ కులగనణ చారిత్రాత్మక నిర్ణయం!!

● దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని పని చేసిన సీఎం రేవంత్ ● 42శాతం రిజర్వేషన్ బిల్లు దేశానికే తలమానికం ● మోడీకి దమ్ముంటే బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి ● రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 8 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన సర్వే చారిత్రాత్మకమని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బీసీ కులగణ అంశంపై వివరాలను క్లుప్తంగా తెలిపారు. దేశంలో ఏ ప్రభుత్వం ఈ విషయంలో ముందుకు రాలేదని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం దమ్మున్న ప్రభుత్వముగా బీసీల పక్షాన నిలబడినదని స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ విద్య, ఉద్యోగ విషయంలో ఎంతో మందికి తోడ్పాటు ఇస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని, దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని పనిని సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపించారన్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని అన్ని రాష్ట్రాల్లో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. మోడీకి దమ్ముంటే బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి అని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ సమాజమంతా రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటుందని, దీనికి సహకరించిన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కర్గేలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కుల గణన ఇప్పుడు జరగకుంటే ఇంకెప్పుడు....

## బీసీ సోదరులారా మేల్కోండి...







**జవహర్ నగర్, ఏప్రిల్, 08:(వార్తా ప్రభ)**చరిత్రలో బీసీ కులాలకు జరిగిన ఎన్నో గాయాలు... ఒక గాయాన్ని మరిచి పోక ముందే మరో గాయం.మొన్నటి గాయాన్ని నిన్నటి గాయం,నిన్నటి గాయాన్ని నేటి గాయం మరిపిస్తుంది. గాయం జరిగినపుడు బాధపడడం మన కర్మ ఇంతేలే అని వదిలేయడం షరా మామూలే.ఇంక ఎంత కాలం ఈ రాజీ బతుకులు బతుకుదాం.ఒక్క తరం బరి గీసి నిలిస్తే మన భవిష్యత్ తరాలకు గాయాలు తప్పును కదా !దీని కోసమే బీసీ ఆజాది యుద్ధం.బీసీ ఆజాది యుద్ధం కుల జన గణన గీత వద్ద పొంచి వుంది.గీతకు ఒక వైపు ఆధిపత్య కుల దోపిడి శక్తులు మరో వైపు బీసీ శక్తులు మోహరించి వున్నాయి.బీసీ శక్తుల్ని కుల జన గణన దాటి ముందుకు వెళ్ళకుండా ఆధిపత్య కుల శక్తులు అడ్డుకుంటుకుంటున్నాయి.కనుక కుల జన గణన బీసీ ఆజాది ఉద్యమపు మూలమలుపు అవుతుంది.దేశానికి స్వాతంత్రం రాకముందు బీసీ కులాల జనాభా లెక్కలు ఉన్నాయి.దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీ కులాల లెక్కలు మాయం అయిపోయినయి.లెక్కలు లేకుంటే అస్తిత్వం లేదు.అస్తిత్వం లేకుంటే హక్కులు లేవు.ఆజాది లేదు.స్వాతంత్రం లేదు.ప్రజా స్వామ్యం లేదు.గణ తంత్రం లేదు. కనుక కుల జన గణన పోరాటమే నేటి అసలైన పోరాటం.కులజన గణనను ఇండియా కూటమి డిమాండ్ చేస్తుంది.ఎన్ డి ఏ కూటమి భాగస్వామి పక్షాలు కూడా అనుకూలంగా ఉన్నాయి.చివరికి ఆర్ఎస్ఎస్ కూడా పచ్చ జెండా ఊపింది.ఈ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓ బి సి... ఇన్ని అనుకూలతలు ఉన్న ఈ సందర్భంలో కుల జన గణన జరగకుంటే ఇంకెప్పుడు జరుగుతుంది.2021 లో జరగాల్సిన జనగణన కరోనా వల్ల ఈ సంవత్సరం జరగవచ్చని సంకేతాలు ఉన్నాయి.ఈ సంవత్సరం జనగణన జరిగితే మళ్లీ 2035 వరకు జన గణన ఉండదు.పది సంవత్సరాలకు రాముడు ఎవడో రాకాసి ఎవడో.సచ్చేటోడెవడో... బతికిటోడు ఎవడో... ఏవైనా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్లు పెంచినప్పుడు సుప్రీంకోర్టు కొట్టేస్తుంటది.ఎంపరికల్ డాటా అడుగుతుంటది.కనుక ఎట్టి పరిస్థితుల్లో కుల జనగణన సాధించుకోవాల్సిన సమయమిది.ఇది అర్థం చేసుకోకుంటే ఎటువంటి ఉద్యమం చేయకుంటే మన భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోతాయి.కుల గణన కోసం నేను ప్రాణమివ్వడానికి సిద్ధం.మీరు కాలమివ్వండ్రి.నా జీవితం,నా మరణం మంచి కారణం కోసమే కావాలనేది నా కోరిక.అందుకే నేను బీసీ ఆజాది ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది.గాందేయ పందాలో ఈ పోరాటం జరుగుతుంది. కనుక ఈ పోరాటంలో బీసీ ఉద్యమకారులు,బీసీ సంఘాలు,బీసీ సమాజం అందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిస్తున్నాం.బీసీ ఆజాది వందనాలతోబత్తుల సిద్దేశ్వర్

## చలివేంద్రాన్ని ప్రారంభించిన పోరాట సమితి అధ్యక్షులు ఏలియా




**కంకిపాడు ఏప్రిల్ 8 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడు లోని రైతు బజార్ వద్ద ఎస్సీ ఎస్టీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటూరి ఏలియా ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించి. మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామాల నుంచి రోజుకు వేలమంది రైతు బజారుకు వచ్చి కూరగాయలు కొనుక్కుంటారు. ఈ వేసవిలో ఉష్ణోగ్రత తీవ్రతలు ఎక్కువగా ఉంటాయని దీని దృష్టిలో ఉంచుకొని వచ్చిన వ్యాపారస్తులకు, వర్తకులకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పోరాట హక్కుల సమితి ప్రతినిధులు ఉయ్యాల ఏడుకొండలు, కుంభ రవి, శేషుబాబు, చొరగుడి రాజేంద్ర, షేక్ నాగూర్, షేక్ మున్ని, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజానికి-అంగన్వాడీ కృషి

● బాలల అభివృద్ధికి బలమైన అడుగు ● గర్భిణీ మహిళలు తల్లులకు పోషణపై అవగాహన ● ఆరోగ్యానికి మార్గం పోషణ్ పక్వాడ





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి, పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండాలంటే చిన్ననాటి నుండే సరైన పోషకాహారం ఎంతోకీలకం ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్,8 నుండి 22 వరకు "పోషణ్ పక్వాడ" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి . ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారంపై అవగాహన పెంపొందించడ ానికి,పిల్లలు, గర్భిణీమహిళలు, మరియు తల్లులలో సజీవ చైతన్యం నింపేందుకు అంగన్వాడీ కేంద్రాలు విశేష కృషి చేస్తున్నాయానే చెప్పాలి, కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లి మండలం కిన్నెరస్టీల్,వెంకటేశ్వర కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ సంవత్సరం పోషణ్ పక్వాడ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఇందులో భాగంగా పోషకాహార ప్రదర్శన స్థానికంగా లభ్యమ య్యే కూరగాయలు,కందులు, మిల్లెట్లు ఆధారంగా తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రదర్శించారు.తల్లులకు మరియు మహిళలకు శరీరానికి అవసరమైన పోషకతత్వాల గురించి వివరించడమేకాకుండా సరైన ఆహార అలవాట్లు ఎలా ఉండాలో సూచనలు ఇచ్చారు.

**పోషకాహార ప్రదర్శనలు** అంగన్వాడీ కేంద్రాల్లో స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహార పదార్థాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

**ఆరోగ్య పరీక్షలు** చిన్నపిల్లలకు,గర్భిణీలకు ఉచిత ఆరోగ్యతనిఖీలు, బరువు కొలవడం, హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.

**తల్లులకోసం అవగాహన శిబిరాలు**గర్భధారణ సమయంలో తినాల్సిన ఆహారం, పుష్కలమైన పాల ఉత్పత్తికి అవసరమైన పోషకతత్వాలు గురించి సూచనలు ఇచ్చారు.

**పిల్లల నాటికలు,పాటలు** చిన్నారులు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా సందేశాన్ని అందించారు.పోషణ్ పక్వాడ పథకంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నాంది పలుకుతూ అంగన్వాడీ టీచర్ల కృషి, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈకార్యక్రమంలో సీడీపీఓ.పద్మశ్రీ,సెక్టార్ సూపర్వైజర్,సీతామంగమ్మ అంగన్వాడీ టీచర్లు శ్రీపతిరాజేశ్వరి,ఏర్పుల గునమ్మ,ఆయాలు జి.పద్మ,ఎల్.గంగా,ఎం విజయలక్ష్మి తల్లులు,గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పి - 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యం

● సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు ● దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే ● రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు ● డెహ్రాడూన్ లో జరిగిన చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**డెహ్రాడూన్,** పి - 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి - 4 పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్ ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు. విజన్ 2047 లో భాగంగా ఉగాది నాడు పి - 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలి. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నాం. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అనుసంధానంతో పారిశుధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సీలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోంది. పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా. పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకోవాలి. వృద్ధులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నామని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డోలా ధన్యవాదాలు తెలిపారు.

# సుందరయ్య భవన్ లో ప్రారంభమైన స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత క్లాసులు





**కాకినాడ, ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ కచేరిపేట లో గల సుందరయ్య భవన్ లో స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత క్లాసులు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు.యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ క్లాసులను ప్రారంభిస్తూ ఏదైనా నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదన్నారు. సోక్రటీస్ ను ఉరితీసే ముందు కూడా ఒక సంగీత వాయిద్యం నేర్చుకున్నారని గమనించాలన్నారు.మంగళవారం నుండి ప్రతిరోజు సాయంత్రం 6 గం నుండి 7 గం వరకు జరిగే స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ టి. విశ్వనాధరావు అతిధి గా హాజరై బాషల ప్రాధాన్యతను తెలియచేసారు. ఈ క్లాసుల నిర్వహణ సమన్వయకర్త కె. సత్తిరాజు మాట్లాడుతూ ఉద్యమాల కేంద్రంగా ఉన్న సుందరయ్య భవన్ లో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. తాజాగా విజ్ఞానదాయక కార్యక్రమాలు కూడా నిర్వహించడంలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత క్లాసులు ప్రారంభించామన్నారు. 30 రోజుల పాటు ఈ క్లాసులు జరుగుతాయన్నారు. దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ క్లాసులకు రిటైర్డ్ టీచర్ టి. విశ్వేశ్వరరావు ఫ్యాకల్టీ గా వ్యవహరిస్తున్నారు.

# ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో విశ్వసనీయత పెంచాలి

● క్షేత్రస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి ● రూ .5 లక్షల బీమా తో కొండంత భరోసా ● మచిలీపట్నం నియోజక వర్గంలో టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. ● కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి ● కృష్ణాజిల్లాలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్







**మచిలీపట్నం,ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాలపై ప్రజల్లో విశ్వసనీయత పెంచాలన్నారు. పథకాలను ప్రజలకు తెలియ చేస్తూనే వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాలని, మచిలీపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి సభ్యత్వం కార్డులను మంత్రి చేతుల మీదగా అందజేశారు. టీడీపీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి 5 లక్షల భీమా సదుపాయాన్ని పార్టీ ప్రవేశపెట్టిందన్నారు. టిడిపి సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు పార్టీ కొండంత భరోసాని కల్పిస్తుందని స్పష్టం చేశారు. 43 ఏళ్లగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులేనని మంత్రి చెప్పారు.కార్యకర్తల సంక్షేమానికి మొదటి నుంచి టిడిపి పార్టీ కట్టుబడి ఉందని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కృష్ణాజిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్రతో కలసి నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరిగే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అని అన్నారు. ప్రస్తుతం కేటాయిస్తున్న నామినేటెడ్ పోస్టుల విషయంలో కూడా కష్టపడి పని చేసిన వారిని ఎంపిక చేయడం పార్టీ యొక్క నిబద్ధతకు నిదర్శనమని గుర్తు చేశారు. ఏ పార్టీకి లేనివిధంగా టిడిపికి కార్యకర్తలే కొండంత బలమని చెప్పారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు కొనకల నారాయణ, కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు.కృష్ణాజిల్లాలోని నియోజకవర్గాలలో చేపడుతున్న అభివృద్ధి అంశాలకు సంబంధించి జడ్పీ గెస్ట్ హౌస్ లో ఆయా ఎమ్మెల్యేలతో ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు ప్రజలకు జవాబుదారీ తనంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా వారానికి ఒక రోజు గ్రీవెన్స్ డే నిర్వహించి ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచి.. ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు.

# ఈనెల 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం

● ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు ● చట్టసవరణ తో డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్ ● రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్: ఏప్రిల్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించారు.రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం, మేడ్చల్ , మహబూబ్ నగర్,జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జప్యాన్ని నివారించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించడం జరిగిందన్నారు. ప్రజలు నేరుగా 'registration.telangana.gov.in" వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు.స్లాట్ బుక్



చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

**అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం** పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు మరియు సిబ్బందిని నియమించడం జరిగిందని, దీనివలన కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట - సరూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేయడం జరిగిందని తెలిపారు.

**దస్తావేజులను స్వయంగా తయారు చేసుకోవచ్చు**రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్ లో ఒక మాడ్యూల్ ని ప్రవేశపెట్టామని మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని ఇది కూడా ఐచ్ఛికమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజు పైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు మరియు సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వలన ప్రజల సమయం వృధా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడుతున్నామని ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

**డబుల్ రిజిస్ట్రేషన్‌ా చట్ట సవరణ** ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మా ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నాయని, డబుల్ రిజిస్ట్రేషన్ లను నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదేవిధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22 కి సవరణ చేస్తూ సెక్షన్ 22-బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

## కార్యకర్తలకు టి.డి.పి. పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ



**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఎన్డీఏ కూటమి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో మంగళవారం 171వ బూత్ ఇంచార్జ్ మహమ్మద్ ఆజా ద్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు లు సుమారు 70 మందికి ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నారు. దీనిలో భాగంగా పోలీస్ స్టేషన్ సెంటర్ లో వున్న శ్రీ తిరుపతమ్మ సెల్ షాప్ మేనేజర్ తెలుగు యువత నాయకులు గోపి కీ సభ్యత్వం కార్డు బూత్ ఇంచార్జ్ మహమ్మద్ అజాద్ అందజేశారు.

## వెట్టిచాకిరి ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆగ్రహం

● నివేదిక కోరిన చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు




**విజయవాడ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** బాపట్ల జిల్లా రేపల్లె మండలం బొబ్బర్లంకకు చెందిన ఎస్టీ సామాజిక వర్గ దంపతుల వెట్టి చాకిరీ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర నివేదిక పంపాలని ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆదేశించారు. తమను వెట్టిచాకిరి చేయిస్తున్నారంటూ నంబూరు పద్మ, అగ్ని దంపతులు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన బాపట్ల కలెక్టర్ ను చైర్మన్ అభినందించారు.వెట్టిచాకిరి చేయించడంతో పాటు, దంపతులను అమ్మకానికి పెట్టడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కాలంలో కూడా వెట్టిచాకిరి చేయించేందుకు యత్నించడం దారుణమన్నారు. ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను బాపట్ల జిల్లా అధికారులు వెంటనే కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు.

## తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్ వరల్డ్ పోటీలు

● హైదరాబాద్ రానున్న 120 దేశాల మ మోడల్స్?
● చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్
● స్వాగత ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** తెలంగాణ టూరిజం బ్రాండ్ పెరిగేలా, తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్? వరల్డ్? పోటీలు ఉండాలని తెలంగాణ టూరిజం సెక్రటరీ స్మిత సభర్వాల్ అధికారులకు దిశానిర్దేశం.స్వాగత ఏర్పాట్ల పై మంగళవారం సమీక్ష నిర్వహించారు. మే 7 నుంచి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ పోటీలలో 120 దేశాలకు చెందిన మోడల్స్? పాల్గొంటారు. వారు మే 6, 7 న హైదరాబాద్? చేరుకుంటారు. దీంతో వారి రాక సందర్భంగా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్ ఉంటుంది. వీటి ఏర్పాట్ల కోసం టూరిజం, జీహెచ్ఎంసీ, హెరిటేజ్, పోలీస్ ఆఫీసర్లతో ప్యాలెస్ లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. వెల్కమ్ డిన్నర్ లో తెలంగాణ టూరిజం బ్రాండ్ ఇమేజ్ అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని స్మితా సభర్వాల్ అధికారులకు సూచించారు. 120 మంది మోడల్స్? తో పాటు సుమారు 400 మంది ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొంటారు. ఈవెంట్? ప్రారంభం నుంచి చివరి వరకు పర్యాటక ప్రత్యేకతలు చాటేలా కార్యక్రమాలు రూపొందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాలెస్ లో ఫోటోషూట్ కోసం సీటింగ్ ఏర్పాట్లు, లైవ్ మ్యూజిక్ కాంటెస్ట్, సూఫీ మ్యూజిక్, కవ్వాలీ సంగీత ప్రదర్శన, తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా 20 నిమిషాలు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వెల్కం డిన్నర్ ఉంటుంది. నిజాం వంటకాలు, తెలంగాణ రుచులు మెన్యూలో ఉంటాయి. ఈ సమీక్షలో టూరిజం డైరెక్టర్ హనుమంతు, డైరెక్టర్ యూత్ సర్వీసెస్ డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు, సెట్విన్ ఎండి వేణుగోపాల్, టూరిజం, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రథమ స్థానం “గుడివాడ హోమియో రీసెర్చ్ సెంటర్” - అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ బానోత్

● రీసెర్చ్ సెంటర్లో 5గురు సైంటిస్ట్ వైద్యులు ప్రజలకు సేవలు.. ● టెండర్ల వ్యవహారంపై అవగాహన లేమితో కొందరి దుష్ప్రచారం.. ● ఎంపి, ఎమ్మెల్యేల ఆదేశాల మేరకే పాత టెండరుదారుడనే కొనసాగింపు..



**గుడివాడ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** రూరల్ ప్రాంతంలో ఉన్న గుడివాడ హోమియో రీసెర్చ్ సెంటర్ (ఆర్ఆర్ఐ) దేశంలోని 46 హోమియో సెంటర్లలో ప్రథమ స్థానంలో ఉందని గుడివాడ ఆర్ఆర్ఐ అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ బానోత్ తెలిపారు. ఏలూరు రోడ్డులోని హోమియో రీసెర్చ్ సెంటర్లో.. హోమియో వైద్యుల సమావేశాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ బానోత్ మాట్లాడారు. దేశంలోని అనేక మెట్రో నగరాల్లో ఉన్న హోమియో సెంటర్ల కంటే అత్యున్నత వృద్ధిరేటు సాధిస్తూ గుడివాడ రీసెర్చ్ సెంటర్ ప్రథమ స్థానంలో నిలిచి ఉండడం గర్వకారణం అన్నారు. ఐదుగురు స్పెషలిస్ట్ వైద్యులు, సెంటర్లో వైద్య సేవలు అందిస్తున్నారని, అత్యాధునిక వైద్య యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, దక్షిణ భారతదేశంలోని ఒరిస్సా,కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుండి గుడివాడ రీసెర్చ్ సెంటరుకు వచ్చి వైద్య సేవలు పొందుతారని ఆయన పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు గుడివాడ రీసెర్చ్ సెంటర్ పై వదంతులు వ్యాప్తి చేయడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ల వ్యవహారంపై అవగాహన లేమితో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రీసెర్చ్ సెంటర్లో 9 మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారని.. 46 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారని ఆయన చెప్పారు. నిత్యం రీసెర్చ్ సెంటర్ లో సుమారు 300 నుండి 400 మంది వరకు రోగులు చికిత్సలు చేయించుకుంటారన్నారు. రీసెర్చ్ సెంటర్లో కాంట్రాక్ట్ ఉద్యోగుల టెండర్ ఇటీవల ముగిసిందని, రోగుల అవసరతను దృష్టిలో ఉంచుకొని ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచనలు, అధికారుల ఆదేశాల మేరకు గడువు ముగిసిన పాత టెండర్ దారుడినీ మూడు నెలలు తాత్కాలికంగా కొనసాగిస్తున్నామని కిషన్ బానోత్ చెప్పారు. ఈ మూడు నెలల లోపు ఢిల్లీ కేంద్ర సెంటర్ పర్యవేక్షణలో ఆన్లైన్ టెండర్ ప్రక్రియ జరుగుతుందని, ఉన్నత అధికారుల నిర్దేశించిన వారికే కొత్త టెండర్ వస్తుందని అసిస్టెంట్ డైరెక్టర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై వదంతులు వ్యాప్తి చేయవద్దని, టెండర్ ప్రక్రియ మొత్తం ఢిల్లీ అధికారుల పర్యవేక్షణలోనే జరుగుతుందని, రెగ్యులర్ ఉద్యోగులు మరియు వైద్యులు కేవలం రోగులకు వైద్య సేవలు మాత్రమే అందిస్తామని అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ బానోత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఐ సైంటిస్ట్ వైద్యులు డాక్టర్ శివప్రసాద్ గోలి, డాక్టర్ హీరైన్ కుమార్, డాక్టర్ బృంద, ఔట్సోర్సింగ్ వైద్యులు, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న నడ్డి విరిచిన అకాల వర్షం

● జి.కొండూరు మండలంలో 115 యకరాలలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట
● మైలవరం మండలంలో 125 యకరాలలో దెబ్బతిన్న పంట







**జి.కొండూరు,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** అకాల వర్షం మొక్కజొన్న నడ్డి విరిచింది.దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల వ్యాప్తంగా 369 హెక్టార్లలో(922.5 యకరాలు) రైతులు మొక్కజొన్న మొక్కజొన్న సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో సోమవారం సంభవించిన అకాల వర్షానికి మండలంలో 46 హెక్టార్లలో(115 యకరాలు) మొక్కజొన్న పంట దెబ్బతిందని మండల వ్యవసాయ అధికారి యం. రామ్ కుమార్ మంగళవారం తెలిపారు.7 గ్రామా లలో 52 మంది రైతులపై ప్రభావం పడిందని ఆయన వెల్లడించారు. పంట నష్టాన్ని అంచనా వేసి జిల్లా వ్యవసాయ అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు.గింజ గట్టిపడే దశలో మరికొద్ది రోజులలో కోతకు వస్తుందనగా పెనుగాలుల తీవ్రతకు మొక్కజొన్న పంట నేలకొరిగిందని తెలియజేశారు.ప్యాడి కి ఎలాంటి నష్టం వాటల్లలేదని పేర్కొన్నారు.

**మైలవరం మండలంలో 125 యకరాలలో దెబ్బతిన్న పంట:** మైలవరం మండలంలో 749 హెక్టార్లలో రైతులు మొక్కజొన్న పంట సాగు చేస్తుండగాసోమవారం సంభవించిన పెనుగాలులు, అకాల వర్షానికి 50 హెక్టార్లలో(125 యకరాలు) మొక్కజొన్న పంట మాత్రమే దెబ్బతిందని మండల వ్యవసాయ అధికారి కె. సంధ్యారాణి తెలిపారు.

**జిల్లాలో 581 హెక్టార్లలో మొక్కజొన్న పంట నేలకొరిగింది:డిఏవో విజయ కుమారి..**
జిల్లా వ్యాప్తంగా 6 మండలాల్లో మొక్కజొన్న పంట డామేజ్ అయిందని ఆయా మండలాల వ్యవసాయ అధికారులు ప్రాథమిక నివేదిక అందించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి తెలిపారు.మైలవరం, గంపలగూడెం, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, ఏ.కొండూరు, రెడ్డిగూడెం మండలాలకు సంబంధించి 51 గ్రామాల లో 717 మంది రైతులు మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారని తెలిపారు.ఈ 6 మండలాల్లో 3406 హెక్టార్లలో మొక్కజొన్న సాగవుతుండగా ఈ నెల 7వ తేదీ సాయంత్రం సంభవించిన పెనుగాలులు, అకాల వర్షానికి 581 హెక్టార్లలో పంటదెబ్బతిన్నట్లు మండల వ్యవసాయ అధికారులు గుర్తించడం జరిగిందని తెలిపారు.అయితే దాల్వా వరి కి ఎలాంటి నష్టం లేదని తెలియజేశారు.

## సాగర్ జలాలను పరిశీలించిన సాగునీటి సంఘాల సారధులు, ప్రజా ప్రతినిధులు



**ఆగిరిపల్లి, ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్ కు 10 రోజుల క్రితం తెలంగాణ ప్రభుత్వం సాగర్ జలాలను విడుదల చేసిన నేపథ్యంలో అవి నూజివీడు బ్రాంచి కాలువ దాటి నూజివీడు మేజరుకు వారం రోజుల నుంచి వస్తున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు, నీటి సంఘాల అధ్యక్షులు, సర్పంచ్ లతో కలిసి ఆగిరిపల్లి మండలం, నూజివీడు మేజర్ ఈదర 0.000 కి.మీ. నుండి మల్లబోయినపల్లి 16.000 కి.మీ. వరకు కాలువ వెంబడి సాగునీటి విడుదలను పరిశీలించి అనంతరం 16.600 కి.మీ. డి.పి. ద్వారా ఆగిరిపల్లి గ్రామంలోని మెట్లకోనేరుకు తాగునీటికోసం విడుదలవుతున్న సాగర్ జలాలను ఈరోజు సాయంత్రం మండలంలోని సర్పంచ్లతో కోనేరు లోపల వెళుతున్న తాగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లోని శాసనసభ్యులు, రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి విశేషకృషి వలన నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 280 కి.మీ. సుదూర ప్రాంతం నుంచి ఎన్నో అవరోధాలను దాటి ఆగిరిపల్లి ప్రాంతానికి వచ్చాయని వీటిని వృధా కాకుండా ఆయకట్టుదారులు ఆరుతడి పంటలకు, త్రాగునీటి చెరువులకు పెట్టుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా నూజివీడు మేజర్ కు దిగువన రామన్నగూడెం, బాపులపాడు మేజర్ పరిధిలోని ఈదులగూడెం, మల్లవల్లి, రంగన్నగూడెం, రేమల్లె, వేలేరు, కేసరపల్లి మైనర్ పరిధిలోని కొమ్మూరు చెరువు, బందారుగూడెం, గన్నవరం నీటి సంఘాల పరిధిలోని ఆయకట్టుకు ఒక్క చుక్క నీరుకూడా అందలేదని ఈ తీవ్ర నీటి ఎద్దడి దృష్ట్యా పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి సాగర్ నీటి విడుదలను ఏప్రిల్ 20 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. 3వ జోన్ కు పూర్తి స్థాయిలో 2000 క్యుసెక్కులు నీటి పరిమాణాన్ని పెంచి నూజివీడు మేజరుకు కనీసం 300 క్యుసెక్కులు విడుదల చేసి నూజివీడు, గన్నవరం నియోజకవర్గాల్లోని చివరి ఆయకట్టులోని చెరువులకు కనీసం త్రాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు పల్లగాని నాగేంద్రరావు, తమ్మిశెట్టి రాంబాబు శోభనాపురం సర్పంచ్ నక్కనబోయిన వేణు, ఆగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి విక్టర్ బాబు, ఈదర సర్పంచ్ దొండపాటి ఏసుపాదం, తోటపల్లి సర్పంచ్ ఆర్నేపల్లి శ్రీనివాసరావు, కొత్త ఈదర సర్పంచ్ బెక్కం రాజగోపాల్, ఆయకట్టు ప్రముఖులు పామర్తి నరసింహారావు, నలజాల హరిబాబు, ముల్లంగి శ్రావణ్ కుమార్, పానుగంటి గోపి, ఎస్.ఎస్.బాబు, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొడాలి నాని సంపూర్ణంగా కోలుకోవాలని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



**గుడివాడ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ముంబై హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న మాజీ మంత్రి కొడాలి నాని కోలుకొని సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం మాజీ కమిటీ సభ్యుడు కంతేటి హరిబాబు సౌజన్యంతో గుడివాడ బేతవోలు శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు పాల్గొని వృద్ధులకు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, ఎన్టీఆర్ స్టేడియం మాజీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, వైసీపీ సీనియర్ నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు పెద ఎరుకపాడులో 108 కొబ్బరికాయలు సమర్పించే కార్యక్రమం..**
: రేపు అనగా ది.09/04/2025న ఉదయం 8.30 లకు పెద్ద ఎరుకపాడులో అడపా హర్ష ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మన ప్రియతమ నాయకులు కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) హార్ట్ బైపాస్ ఆపరేషను విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా స్వామివారికి 108 కొబ్బరి కాయలు సమర్పించే (కొట్టే) కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమంలో శ్రీ మండలి హనుమంతరావు గారు పాల్గొనున్నారు.. కావున నాని గారి అభిమానులు పార్టీ నేతలు కులమతాలకు అతీతంగా పాల్గొనాలి అని కొడాలి నాని దళం (కెఎన్‌డి) పిలుపునిచ్చారు.

## గుడివాడ మ॥లో నలుగురు విఆర్ఓలకు పదోన్నతి

**గుడివాడ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** శ్రీయుత కలెక్టర్ కృష్ణ మచిలీపట్నం గారి ఉత్తర్వులు మేరకు గుడివాడ మండలం శేరీ గొల్వేపల్లి గ్రామ రెవెన్యూ అధికారి గా పనిచేయుచున్న కాటూరి అనిల్ కుమార్, బొమ్ములూరు గ్రామ రెవెన్యూ అధికారిణి షేక్ మరియంబి మరియు వలివర్తిపాడు గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేయుచున్న పి. శ్యాం బాబు లకు సివిల్ సప్లైస్ కార్యాలయం మచిలీపట్నంలో.. మోటూరు గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేయుచున్న బి. సాల్మన్ రాజుకి పెడన మండల తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్లు లుగా పదోన్నతి పొందియున్నారు. పదోన్నతి వచ్చినందుకు గుడివాడ మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తోటి సహోద్యోగులు మరియు గ్రామ ప్రజలు పెద్దలు అభినందనలు తెలిపియున్నారు.

## గుత్తికొండ సాహితీ సేవలు నిరుపమానం.. డా॥ పూర్ణచంద్



**గుడివాడ,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** కళా రత్న పురస్కార గ్రహీత గుత్తికొండ సుబ్బారావు అభినందన సభ స్థానిక పుట్టి నాగలక్ష్మి గృహంలోని కళామందిర్లో ఘనంగా నిర్వహించారు. ఉగాది రోజున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా సాహితీవేత్త గుత్తికొండ సుబ్బారావు కళా రత్న పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయనను అభినందించి ఘనంగా సత్కరించారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వి పూర్ణచంద్ ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ గుత్తికొండ సాహితీ సేవలు అనన్య సామాన్యమని అన్నారు. వారి సారధ్యంలో ప్రపంచ రచయితల మహాసభలు జరిగాయన్నారు. ఎంతోమంది రచయితల సాహితీపుస్తకాలకు సహకారం అందించి పుస్తకాల రూపంలో వెలువడెందుకు ప్రోత్సహించిన వ్యక్తి గుత్తికొండ అని కీర్తించారు. సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పుట్టి నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో అక్కినేని నాగేశ్వరావు కళాశాల కరస్పాండెంట్ కె.ఎన్ అప్పారావు విశ్రాంత ప్రాచార్యులు ఎం.వి.జి ఆంజనేయులు అన్నపూర్ణ వృద్ధాశ్రమం అధ్యక్షురాలు (మచిలీపట్నం), కరెడ్ల సుశీల, విశ్రాంత చరిత్ర అధ్యాపకులు కోగంటి గాంధీ బాబు, విశ్రాంత తెలుగు అధ్యాపకులు డాక్టర్ కొడాలి సోమ సుందర్రావు, భారతీయ సమితి అధ్యక్షులు డి.ఆర్.బి ప్రసాద్, భావతరంగిణి సాహిత్య సంస్థ అధ్యక్షులు భవిష్య, శ్రీ భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, విద్యార్థి వికాస వాహిని అధ్యక్షులు వేములపల్లి కేశవరావులు సభలో ప్రసంగించారు. ఆర్ వి ఎల్ నరసింహారావు వందన సమర్పణ చేశారు.

## కొనకంచిలో పుట్ట గొడుగుల పెంపకంపై శిక్షణ...



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ము లోని కొనకంచి గ్రామంలో మంగళవారం పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. గత కొద్ది రోజులుగా బాపట్ల అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం జరుగుతోంది .కార్యక్రమంలో భాగంగా గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గ్రామస్తులకు పుట్టగొడుగుల పెంపకం గురించి సైంటిస్టు.ప్రభావతివివరించారు .పుట్టగొడుగులలో పోషక విలువలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే విజయ ప్రకాష్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ పి భరత్ చంద్ర చంద్ర మరియు గ్రామస్తులు ఎర్రం భాస్కర్ రావు, చిన్నం మార్కండేశ్వర రావు కాకుమాను లక్ష్మీనారాయణ.మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా వ్యూహాత్మక ప్రణాళిక

● అంతర్జాతీయ సహకార సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలి ● భాగస్వామ్య పక్షాలు సమన్వయంతో కృషిచేయాలి ● డీసీడీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఐక్యరాజ్య సమితి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సముగా గుర్తించిన నేపథ్యంలో వ్యూహాత్మక ప్రణాళిక ప్రకారం సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఏడాదంతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం 4వ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డీసీడీసీ) సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి అనే ఇతివృత్తంతో ఈ ఏడాదిని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించడం జరిగిందని.. సహకార, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, పశుసంవర్ధక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రత్యేక కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. సుస్థిర అభివృద్ధి, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సామాజిక-ఆర్థిక అసమానతలను రూపుమాపడం తదితర లక్ష్యాల సాధనలో సహకార రంగం పోషిస్తున్న పాత్ర, సహకార ఉద్యమం ప్రాధాన్యత, సహకార సంఘాల ప్రయోజనాలు తదితరాలను తెలియజెప్పేలా సదస్సులు, ఎగ్జిబిషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు, కార్యశాలలు నిర్వహించాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతులకు పరపతితో పాటు వివిధ అవసరాలను తీర్చడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పీఏసీఎస్) పోషిస్తున్న పాత్రపై హైస్కూల్ స్థాయిలో వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. డీసీఎంఎస్ పాత్రపై జిల్లాస్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అనుగుణంగా ప్రతి రంగంలోనూ 15 శాతం నిలకడైన వృద్ధి సాధనలో సహకార సంఘాలు, సహకార సంస్థల పాత్రపై పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. అత్యంత పారదర్శకంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కాగిత రహిత సేవలు అందించే లక్ష్యంతో పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ జరుగుతోందని.. జిల్లాలోని 131 పీఏసీఎస్‌లలో 99 పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ ఇప్పటికే పూర్తయినందున.. మిగిలిన వాటిని రెండు మూడు రోజుల్లో కంప్యూటరీకరించి, వాటిద్వారా కూడా ఆన్‌లైన్ సేవలు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా 1,30,558 మంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యుల్లో 79.87 శాతం మేర ఈ-కేవైసీ పూర్తయిందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా నడుస్తున్న నాలుగు పెట్రోల్ బంక్‌లు, అయిదు పీఎం భారతీయ జన ఔషధి కేంద్రాల కార్యకలాపాల్లో పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. వీటి అభివృద్ధికి కలెక్టర్ లక్ష్మీశ మార్గనిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి, డీసీడీసీ సభ్య కన్వీనర్ డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, పౌర సరఫరాల మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, కేడీసీసీబీ లిమిటెడ్ జీఎం రంగబాబు, మిల్క్ యూనియన్ ఏజీఎం సీహెచ్ అన్వేష్, ఎఫ్‌సీఐ ప్రతినిధి రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**మహారాజశ్రీ విజయవాడ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు**
O.S. No. 40/2024

Between :-
దేవినేని శ్రీమహాలక్ష్మీ ... వాది
And
SLV Builders & Developers, Presently at SLV Grand - II, Rep. by its Mg. Director Srinivasa Raju, Vijayawada and 7 Others ... ప్రతివాదులు

To
**D-4** : Siva, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**D-5** : Sasi, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**D-6** : Satish, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**D-7** : Ravi Varma, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**D-8** : Tenali Rajesh, S/o. Mariyadasu, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Aparments), Gunadala, Vijayawada.

పై చూపిన దావాలో D-4 to D-8 అయిన మీకు పై దావా కేసులో శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు Notice లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తు ఉండడంతో, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరు కేసు పై చూపిన కోర్టు నందు ది. 28-04-2025వ తేదిన వాయిదా అయ్యి ఉన్నది. కావున ది. 28-04-2025వ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని పై చూపిన కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

**వాయిదా : 28-04-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
ఇట్లు
**Kurapati Anantha Babu, Polisetti Santha Ram**
**Advocates**
**Vijayawada. Cell No.s : 9848458237, 9866224410**
**07-04-2025**

**మహారాజశ్రీ విజయవాడ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు**
I.A. No. 88/2024 In O.S. No. 40/2024

Between :-
దేవినేని శ్రీమహాలక్ష్మీ ... పిటీషనర్/వాది
And
SLV Builders & Developers, Presently at SLV Grand - II, Rep. by its Mg. Director Srinivasa Raju, Vijayawada and 7 Others ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
**R-4** : Siva, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**R-5** : Sasi, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**R-6** : Satish, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**R-7** : Ravi Varma, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**R-8** : Tenali Rajesh, S/o. Mariyadasu, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Aparments), Gunadala, Vijayawada.

పై చూపిన పిటిషన్‌లోని R-4 to R-8 అయిన మీకు పై పిటిషన్‌లో శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు Notice లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తు ఉండడంతో, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరు కేసు పై చూపిన కోర్టు నందు ది. 28-04-2025వ తేదిన వాయిదా అయ్యి ఉన్నది. కావున ది. 28-04-2025వ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని పై చూపిన కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

**వాయిదా : 28-04-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
ఇట్లు
**Kurapati Anantha Babu, Polisetti Santha Ram**
Advocates
Vijayawada. Cell No.s : 9848458237, 9866224410
07-04-2025

**మహారాజశ్రీ విజయవాడ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు**
I.A. No. 89/2024 In O.S. No. 40/2024

Between :-
దేవినేని శ్రీమహాలక్ష్మీ ... పిటీషనర్/వాది
And
SLV Builders & Developers, Presently at SLV Grand - II, Rep. by its Mg. Director Srinivasa Raju, Vijayawada and 7 Others ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
**R-4** : Siva, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**R-5** : Sasi, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**R-6** : Satish, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**R-7** : Ravi Varma, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Apartments), Gunadala, Vijayawada.
**R-8** : Tenali Rajesh, S/o. Mariyadasu, Partner of SLV Builders & Developers, Presently at SLV Grand - II (Amaravathi Aparments), Gunadala, Vijayawada.

పై చూపిన పిటిషన్‌లోని R-4 to R-8 అయిన మీకు పై పిటిషన్‌లో శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు Notice లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తు ఉండడంతో, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబరు కేసు పై చూపిన కోర్టు నందు ది. 28-04-2025వ తేదిన వాయిదా అయ్యి ఉన్నది. కావున ది. 28-04-2025వ తేదిన ఉదయం గం. 10-30 ని.లకు మీరు స్వయంగా కాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని పై చూపిన కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

**వాయిదా : 28-04-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
ఇట్లు
**Kurapati Anantha Babu, Polisetti Santha Ram**
Advocates
Vijayawada. Cell No.s : 9848458237, 9866224410
07-04-2025

# సుంకరమెట్టలో ఉడెన్ బ్రిడ్జ్ ప్రారంభించిన పవన్ కళ్యాణ్



**అరకు,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఎకో టూరిజం అభివృద్ధిలో అరకు మండలం, సుంకరమెట్ట కాఫీ ఎస్టేట్స్ లో ఏర్పాటు చేసిన చక్క వంతెనను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణశాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు రూ. 19 లక్షల అంచనా వ్యయంతో కాఫీ తోటల మధ్య నిర్మించిన చెక్క వంతెనను పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. చెక్క వంతెన ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు గారితో కలసి కాఫీ తోటల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మొక్కలు నాటారు. అనంతరం కాఫీ తోటల మధ్య ఆ వంతెనపై కెనోపీ వాక్ ప్రారంభించారు. ఉడెన్ బ్రిడ్జ్ పై నడుస్తూ ఆద్యంతం కాఫీ తోటల వివరాలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిల్వర్ ఓక్ చెట్ల మధ్య వేసిన కాఫీ మొక్కలు, ఎత్తయిన మొక్కలపైకి పాకిన మిరియాల పంటల సాగుపై ఆరా తీశారు. వంతెనపై ఏర్పాటు చేసిన ట్రీడెక్స్, పక్షి గూడు ఆకారంలో ఏర్పాటు చేసిన బర్డ్ నెస్ట్ లను ఆసక్తిగా తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని తిలకించారు. ఎకో టూరిజం అభివృద్ధికి అటవీశాఖ అధికారులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కాఫీ తోటల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అరకు డిలైట్ కాఫీ బ్రాండ్ ప్రోమోషన్ తో పాటు సుంకరమెట్ట ఎకో టూరిజం పోస్టర్లు, బ్రోచర్లను శ్రీ పవన్ కళ్యాణ గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కజూరియా, విశాఖ రీజన్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్ జ్యోతి తుల్లిమెల్లి, జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, గ్రామ సర్పంచ్ శ్రీ గెమ్మిలి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- ఏయూకి పూర్వవైభవం తీసుకురావాలి
- ప్రపంచంలోనే టాప్-100లో ఏయూ నిలిచేలా లక్ష్యంగా పెట్టుకోవాలి
- ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై మంత్రి నారా లోకేష్ సమీక్ష



**ఉండవల్లి,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026, ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్ ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఘనంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్-100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఏపీఎస్ సీహెచ్ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు

- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి



**ఆగిరిపల్లి /ఏలూరు జిల్లా,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను మంగళవారం ఆగిరిపల్లిలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈనెల 11వ తేదీ అగిరిపల్లి లో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ఈ నెల 11 వ తేదీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలను ఆగిరిపల్లిలో నిర్వహించడం జరుగుతుందని, సదరు కార్యక్రమాలలో ముఖ్యమంత్రివర్యులు పాల్గొంటారన్నారు. బలహీనవర్గాల పనిస్థలం వద్దకు వెళ్లి వారి సమస్యలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకుంటారన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతికి, వారి జీవనోపాధికి, వారి ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం ప్రతిబింబించేవిధంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. చేతివృత్తులు చేసుకునే శాలివాహనులు , రజకులు వంటి బలహీనవర్గాలకు వారికి అవసరమైన పనిముట్లు అందించడంతోపాటు, వారి సమస్యలను తెలుసుకుని వారి ఆర్థికాభివృద్ధికి రుణాలు అందచేస్తారన్నారు. నియోజకవర్గంలో సమస్యలను రాష్ట్రముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు. ఈ సందర్భంగా అగిరిపల్లి శివారు వడ్లమానులో హెలిప్యాడు,మరియు బహిరంగ సభకు సంబందించిన అధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను మంత్రి పరిశీలించారు. హెలిప్యాడ్ కు ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా ఉండేలా స్థలాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ ,బి.స్మరణ్ రాజ్, తహసీల్దార్ ప్రసాద్, , ఎంపిడిఓ,వేణు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీరామకృష్ణ, శ్రీనివాసు,ఎ, సతీష్, గణేష్,నాని, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు,తదితరులు, పాల్గొన్నారు.

# కళారంగంలో రాణిస్తున్న కూనపరెడ్డి సత్యనారాయణ





**పెడన,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** అంతరించిపోతున్న నాటక రంగాన్ని ఇప్పటికీ కొంతమంది బతికిస్తున్నారు. విపరీతంగా పెరిగిపోయిన ఆధునిక టెక్నాలజీలో కూడా నాటక రంగాన్ని పట్టుకొని వేలాడుతున్న వారు ఎంతో మంది ఉన్నారు. ఆదాయం కోసం కాకుండా ఆ రంగం మీద ఉన్న అభిమానంతో వారు ముందుకు పోతున్నారు. కళా రంగం అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ సజీవంగానే ఉందని వీరు రుజువు చేస్తున్నారు. ఆ కోవకు చెందిన వారే కూనపరెడ్డి సత్యనారాయణ. నాటకాలలో అనేక పాత్రలు పోసిస్తూ కళాభిమానులను మెప్పిస్తున్నారు పెడన మండలం చెన్నూరు గ్రామం లో ఎస్ఎస్సి వరకు తదుపరి పై చదువులు కాకినాడ లో చదివినారు. ప్రస్తుతం ముదినేపల్లి ఎస్ పి ఎ ఎమ్ ఐ టీ ఐ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ గా పనిచేయుచున్నారు. ఒకపక్క విద్యారంగఅభివృద్ధికి కృషి చేస్తూనే మరోపక్క నాటక రంగాన్ని సజీవంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. పదకొండు సంవత్సరాల వయసులో పల్లెపడుచు నాటకంలో గోపి పాత్ర ఆపై సాటి విద్యార్థులతో హై స్కూల్లో వివిధ నాటికలు నాటకాలలో నటించి మెప్పించారు. సాంఘిక పౌరాణిక నాటకాల నేపథ్యం హైస్కూల్లో చదువుతూ ఉండగానే తెలుగు టీచర్ మద్దూరి రామ్మోహన్ రావు పోద్బలంతో చిల్లర కొట్టు చిట్టెమ్మ పూలరంగడు మంచి రోజులు తదితర నాటకాలలో నటించారు.అనంతరం స్వగ్రామం చెన్నూరు లో మంచి నటులతో నాటక సమాజం ఉండేది అందులో సత్య హరిచంద్ర నాటకంలో విశ్వామిత్ర పాత్ర శ్రీరామాంజనేయ యుద్ధంలో విశ్వ మిత్రుడు లక్ష్మణుడుగా ఏ వి వెంకటేశ్వరరావు ఆర్ ఎ నాయుడు పి లక్ష్మణరావు కుమారుడు రామాంజనేయులు రాముడుగా కలియుగ ఆంజనేయులుగా ప్రస్తుతిగాంచిన పి లక్ష్మణరావు బెండపూడి రామారావు ఆంజనేయుడుగా ఉన్న అనేక నాటకాలలో లక్ష్మణుడిగా కొన్ని నాటకాలలో విశ్వామిత్రుడిగా ప్రదర్శించడం జరిగింది. ముఖ్యముగా సత్య హరిచంద్ర నాటకంలో ప్రఖ్యాత మొదటి హరిచంద్ర పాత్ర దారులుగా ప్రముఖ నటులు ఉప్పాల నాంచారయ్య ఉప్పాల రాజేశ్వరరావు ఉప్పలపాటి సైదులు రెండవ హరిచంద్ర పాత్రదారులు జూనియర్ డివి సుబ్బారావు మొలకరెడ్డి మినగల్లు సుధాకర్ నక్షత్ర పాదదారులు ప్రముఖ రంగస్థల నటులు పద్మ శ్రీ వైవి గోపాలరావు ఆర్ ఎ నాయుడు నక్షత్రకుడు గా ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో అనేక జిల్లాలలో సుమారు 300 నాటకాలు పైగా నటించడం జరిగింది. ఇన్ని నాటకాలకు ప్రోత్సాహులు గా ప్రముఖ నటులు హార్మోనిస్టు గుడివాడ నివాసి కొడాలి రాజా లింగాల దుద్దుకూరి సాయిబాబుతో పాటు చెన్నూరు నాటక సమాజం వారు ఉన్నారు. వాచకం లోను డైలాగులు చెప్పటం వలన ఆయన కంఠ స్వరం గంభీరంగా ఉంటుంది 60 సంవత్సరాలు పైబడినప్పటికీ కళ మీద ఉన్న అభిమానంతో ఇప్పటికీ అవకాశం దొరికినప్పుడల్లా ప్రదర్శనలు ఇస్తూనే ఉన్నారు తెలుగు సాహితి వైభవాన్ని చాటి చెప్పే నాటక రంగాన్ని సజీవంగా ఉంచేందుకు ప్రజలతో పాటు ప్రభుత్వం కూడా సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని కూనపరెడ్డి అభిప్రాయపడుతున్నారు.

# మామిడి రైతులను దెబ్బతీసిన అకాల వర్షం

**జి.కొండూరు మండలంలో 616 హెక్టార్లలో రాలిన మామిడి కాయలు**





**జి.కొండూరు,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** అకాల వర్షం మామిడి రైతులను దెబ్బతీసింది.జి.కొండూరు మండలంలో 616 హెక్టార్లలో మామిడి కాయలు రాలాయని,మరో 8 హెక్టార్లలో అరటి పంట దెబ్బతిందని ఉద్యాన అధికారి నీలిమ తెలిపారు.5500 ఎకరాలలో మామిడి సాగవుతుంది.

# ఏప్రిల్ 13న బి.సి. మండల్ అవార్డ్ ఫంక్షన్

- బీసీ నేత భేరి రామచంద్ర యాదవ్



**హైదరాబాద్,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్ ని బిందేశ్వర ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ కు రావాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు యాదవ రాజ్యాధికార సాధన సమితి ఫౌండర్ అధ్యక్షులు నాగార్జున ల ఆధ్వర్యంలో తేదీ 13 ఏప్రిల్ 20 25 ఆదివారం బీపీ మండల్ అవార్డ్స్ ఫంక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫంక్షన్ కు ఎంతోమంది పెద్దల్ని ఆహ్వానించడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ పెద్దలందరినీ ఆహ్వానించి నందున అందులో భాగంగా పేదల పెన్నిధి, బీసీ ముఖ్య నాయకుడు, మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్ ని మండల్ అవార్డ్స్ ఫంక్షన్ కు మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. బిపి మండల్ ఫంక్షన్ కు హాజరై విజయవంతం చేయుటకు సహాయ సహకారం అందించాలని కృష్ణ యాదవ్ ని కోరడం జరిగింది. మొట్టమొదటిసారి బీసీల ఆరాధ్య దైవమైన బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 27% బీసీలకు రిజర్వేషన్ ఇప్పించడమే కాకుండా పేదలందరికీ అభివృద్ధి పదంలో వచ్చుటకుగాను 40 సిఫార్సులను బీసీ చైర్మన్ గా ప్రభుత్వానికి రాతపూర్వకంగా తెలియజేయడం జరిగింది అందుకుగాను బీపీ మండల్ జ్ఞాపకార్థం ఈ అవార్డు ఫంక్షన్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ నిజాం కాలేజీకి ఎదురుగా ఏర్పాటు చేయడం జరిగింది. కృష్ణ యాదవ్ కూడా ఈ ఫంక్షన్ కి సహకారం అందిస్తూ నా స్నేహితులు అభిమానులు అందరితోపాటు నేను పాల్గొని విజయవంతం చేస్తానని బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని చెప్పడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ తప్పక రావాలని కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్ చంద్రశేఖర్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

# పాస్టర్లకు భద్రత కల్పించాలి

- ఇండియా పెంతుకోస్తు చర్చిలో పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల కోసం ఆదరణ కూడిక ఏర్పాటు



**జి.కొండూరు,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పించాలని జి.కొండూరు మండల క్రైస్తవుల ఐక్య వేదిక కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామంలోని ఇండియా పెంతుకోస్తు చర్చిలో మంగళవారం సాయంత్రం దివంగత పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల కోసం ఆదరణ కూడికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజంలో పాస్టర్లకు ,క్రైస్తవ సోదరులకు సరైన భద్రత లేదని వీరికి పాలకవర్గాలు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గత నెల అనుమానస్పద స్థితిలో మరణించిన పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతి పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.ఈ లాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబ సభ్యులను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఎన్. అబ్రహం, జి.మోక్షానందం ,గాబ్రియేలు, బుజ్జిబాబు, ఎన్.నిఖిల్, దేవిడ్ ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ల రుణాలకు ఇంటర్వ్యూలు పూర్తి





**మైలవరం,ఏప్రిల్ 8 (వార్తాప్రభ) :** వివిధ కార్పొరేషన్ల రుణాలకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండల ప్రజా పరిషత్ సభా మందిరంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో పి.అనురాధ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా బి.సి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, ఈబీసీ, కమ్మ, కాపు, రెడ్డి, శాలివాహన, మేదర కార్పొరేషనుల ( ఓ.బి. ఎం.ఎం.ఎస్ ) పరిధిలోని వారికి స్వయం ఉపాధి పథకం కింద మందుల షాపులు, బుట్టల అల్లకం, కుండల తయారీ, ఎం.ఎస్.ఎం.ఎ గ్రూప్ రుణాలు మంజూరు కోసం మైలవరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి 992 మంది దరఖాస్తు చేయుటం జరిగిందని ఆమె వెల్లడించారు.ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాంకు మేనేజర్ల సమక్షంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించటం జరిగిందని అనురాధ తెలిపారు.ఈ ఇంటర్వ్యూకు 489 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు అని వెల్లడించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188